ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి


www.janamsakshi.org

సోమవారం 13.01.2025 | సంపుటి : 11 సంచిక : 186 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV


Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## చల్లారని దావాగ్ని..

**లాస్‌ఏంజెలెస్‌లో మరింత వేగంగా వ్యాపిస్తున్న కార్చిచ్చు**

**న్యూయార్క్(జనంసాక్షి):**లాస్‌ఏంజెలెస్‌లో కార్చిచ్చు మరింత వేగంగా వ్యాపిస్తోంది. తాజాగా మృతుల సంఖ్య 16కు చేరింది.ఒక్క ఎటోన్ ఫైర్‌లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు చెబుతున్నారు. తీవ్రమైన గాలులు వీస్తుండటంతో మంటలు ఒక చోట నుంచి మరోచోటుకు వేగంగా

మిగతా 2లో..



## స్పేడెక్స్ ఉపగ్రహాలు మరింత దగ్గరికి..

**పరస్పరం మూడు మీటర్ల దూరానికి చేర్చిన ఇస్రో**

**నెల్లూరు(జనంసాక్షి):** నింగిలో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రయోగించిన స్పేడెక్స్ ఉపగ్రహాలు అత్యంత సమీపానికి చేరుకున్నాయని ఇస్రో ప్రకటించింది.ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. తాజాగా వీటిని 15 మీటర్ల సమీపానికి

మిగతా 2లో..




**బీజేపీ నేతలూ..**

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

## మెట్రోవిస్తరణకు కేంద్ర అనుమతి ఇప్పించండి

**తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర సర్కారుతో సాగర్‌జీ మాట్లాడండి**

- నాకెలాంటి భేషజాలు లేవు.. ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా
- మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- దేశంలోని యువత శ్రమశక్తిని బయటకు తీయడమే సవాల్
- ఇంకా దేశంలో ఐదో వంతు పేదరికం ఉంది దానికి పరిష్కారం చూపాలి
- మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని..ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం మాట్లాడారు."విపక్ష నేతలు అయినా.. అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు విషయంలో కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే.. రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన

మిగతా 2లో..

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి

### సంక్రాంతి శుభాకాంక్షలు

కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో పండుగ కొత్త వెలుగులు తెస్తుందని ఆకాంక్ష

వార్త 2లో

కక్కలేక మింగలేక..

# దానం దారెటు?

## ముందు నుయ్యి.. వెనుక గొయ్యి

**తెలంగాణ ఉద్యమ సమయంలోనూ దానం తీరుతో కాంగ్రెస్‌కు నష్టం**

**సర్కారుపై పెదవి విరుస్తూ గత ప్రభుత్వాన్ని పొగుడుతూ..**

**అధికార పార్టీలో ఉంటూ ఆత్మరక్షణ ధోరణి**

**హైడ్రా తప్పట!..కారురేసుతో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందట..!**

**తాజా వ్యాఖ్యలపై హైకమాండ్ సీరియస్**

**దానంను ఉపేక్షించొద్దని పీసీసీ వర్గాల బొగొట్టా..**

*దానం నాగేందర్..! ఈ పేరు చెబితే పెదవి విరవని వారుండరు. వివాదాలకు కేరాఫ్‌గా ఆయన తీరు ఎన్నో సందర్భాల్లో చర్చకెక్కారు. తెలంగాణ కోసం ఒకవైపు బలిదానాలు కొనసాగుతుంటే మరోవైపు ఉద్యమకారులపై లాఠీలతో విరుచుకుపడ్డ 'దానం' సీమాంధ్ర నేతలకు తొత్తులుగా వ్యవహరించారు. అధికారంపై యావతో 'జంపింగ్'లకే ప్రాధాన్యతిచ్చారు. కొన్నిసార్లు బొక్కాబోర్లా పడ్డప్పటికీ తన తీరేమీ మార్చుకోని ఈ ఎమ్మెల్యే తాజాగా మరొకసారి చర్చనీయాంశమవడం గమనార్హం. అధికారంలో ఉన్న సొంత పార్టీని, ముఖ్యమంత్రిపై తన అక్కసును ప్రదర్శిస్తూనే.. మరోవైపు విడిచిపెట్టిన పార్టీ నేతలకు అనుకూలంగా వ్యాఖ్యానించడం ఆయన నిజస్వరూపాన్ని బయటపెట్టింది.*

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి)** 2004లో ఆసిఫ్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్ మంత్రివర్గంలో చోటుకోసం అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లి, చివరకు ఉప ఎన్నికల్లో భంగపడ్డారు. 2009లో విజయం సాధించిన ఆయన.. తెలంగాణ వచ్చిన తర్వాత 2014 సమయంలో

మిగతా 2లో..



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమసమయంలో నిరసనకారులపై దాడికి కర్రతో దూసుకెళ్తున్న దానం నాగేందర్(ఫైల్)

**మాజీ ఎంపీ మందా జగన్నాథం**

# ఇకలేరు

**అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో కన్నుమూత**

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఇటిక్యాలలో 1951 మే 22న జన్మించిన జగన్నాథం నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. 1996, 1999, 2004, 2009లో ఎంపీగా విజయం సాధించారు. 3 సార్లు తెదేపా, ఒకసారి కాంగ్రెస్ తరపున గెలిచారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీఎస్పీలో చేరారు.కాగా మందా జగన్నాథం మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు

మిగతా 2లో..

# కౌశిక్..ఏందీ దాదాగిరి?

**బీఆర్ఎస్ అధిష్టానం మాట్లాడాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**కరీంనగర్ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, సంజయ్ వాగ్వాదం**

**ఒకరినొకరు తోసుకున్న వైనం.. కౌశిక్‌రెడ్డిని బయటకు లాక్కెళ్లిన పోలీసులు**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ కలెక్టరేట్‌లో కౌశిక్‌రెడ్డి దాదాగిరిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. దీనిపై బీఆర్ఎస్ అదిష్టానం స్పందించాలని డిమాండ్ చేశారు. అసలేం జరిగిందంటే..ఆదివారం నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలోనే ఎమ్మెల్యేల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. ఒకరినొకరు తోసుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకుని హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బయటకు తీసుకెళ్లడంతో పరిస్థితి సద్దుమణిగింది. సమావేశంలో మాట్లాడేందుకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సిద్ధమవుతుండగా కలుగజేసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి



కౌశిక్‌రెడ్డి.. మీరు ఏ పార్టీ అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే సంజయ్‌కు మైక్ ఇవ్వొద్దని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. తనకు ఎందుకు మైక్ ఇవ్వకూడదని సంజయ్ ప్రశ్నించగా.. ఏ పార్టీనో ముందు చెప్పి మాట్లాడాలని వాగ్వాదానికి దిగారు. సంజయ్ మాట్లాడుతుండగా అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఇరువురు నాయకుల మధ్య

మిగతా 2లో..

**కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు**

# చారిత్రాత్మకం

**రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు**

**వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12వేల రైతు భరోసా**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్**

**కార్యక్రమానికి హాజరైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి)** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక, సమీక్ష సమావేశం కరీంనగర్‌లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న



ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7500 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతుల అకౌంట్లో వేసామని తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని జిల్లాలు పర్యటించి రైతు భరోసా విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, సాగుకు యోగ్యంలేని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలు గత సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పథకం పని

మిగతా 2లో..

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా

# సమగ్ర భూసర్వే

**పైలట్ ప్రాజెక్టులుగా భద్రాద్రి జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో ఒక్కో గ్రామం చొప్పున ఎంపిక : మంత్రి పొంగులేటి వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికి భూసర్వే చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాద్రి జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో దీన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నియోజకవర్గాల్లోని ఒక్కొక్క గ్రామంలో సర్వే చేస్తారన్నారు. ఈ కార్యక్రమంతో భూ యజమానులకు భద్రత కలుగుతుందని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో భద్రాద్రి జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు.

మిగతా 2లో..





## పేదలపై భాజపాది కపటప్రేమ

**వారు గెలిస్తే మురికివాడలను తొలగిస్తుంది:కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు."ఐదేళ్లుగా మురికివాడల్లోని ప్రజల వద్దకు భాజపా

మిగతా 2లో..




# రైతుభరోసాకు మార్గదర్శకాలు

**జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**హైదరాబాద్(జనంసాక్షి):** రైతుభరోసా మార్గదర్శకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా పెట్టుబడి సాయంను అర్హులను ఎంపిక చేసి తరువాత అధికారులు పంపిణీ చేయనున్నారు.భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్కనుంది. భూవిస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు దీన్ని అందించనున్నారు. ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాదా రులకు కూడా సాయం అందజేస్తారు. సాగుయోగ్యం కాని భూములను రైతుభరోసా నుంచి తొలగిం చనున్నారు. ఫిర్యాదుల పరిష్కారం బాధ్యత కలెక్టర్లకు అప్పగించారు. రైతుభరోసా ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగులో జారీ చేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

**చర్ల(జనంసాక్షి):**ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాలో ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. భూపాలపట్నం, మద్దేడు ప్రాంతాల్లో ఆపరేషన్ చేపట్టిన క్రమంలో మావోయిస్టులు, భద్రత బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి.ఇక్కడ బందిపోరా, పోరంజెడ్ అడవుల్లో ఈ ఎదురుకార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఘటన స్థలి



నుంచి పోలీసులు పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మరో ఘటనలో.. నారాయణపూర్ జిల్లాలోని హెర్‌గైనార్ గుమ్బూర్ కొండల్లో నక్సల్స్ సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

ఆంధ్రా,తెలంగాణలు నీటి వివాదాలను

# త్వరగా పరిష్కరించుకోవాలి

**ఎన్నికలంటేనే భయం వేస్తోంది: మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి**



**విజయవాడ(జనంసాక్షి):** రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా ఇంకా సమస్యలున్నాయని మాజీ సీఎం, భాజపా నేత కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. విజయవాడలో హైకోర్టు న్యాయవాది రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంక్రాంతి ఆత్మీయ కలయిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలుగు రాష్ట్రాలు నీటి వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ఎన్నికలంటే భయం వేస్తోందని.. రానున్న రోజుల్లో పోటీ చేయలేమని

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్(జనంసాక్షి):**రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని అన్ని జిల్లాలోని అధికారులతో సమావేశమైనట్లు చెప్పారు. ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పరిశీలన జరుగుతుందన్నారు. 21 నుంచి అర్హులైన వారి డేటా ఎంట్రీ చేస్తామని తెలిపారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని వివరించారు. రేషన్ కార్డులకు గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయన్నారు. తమ ప్రభుత్వం కొత్త నిబంధనలు

మిగతా 2లో..

# దానం దారెటు?

ఓట మిచెందారు. ఆ ఐదేళ్లు పార్టీ కష్టకా లంలో ఉన్నప్పుడు సరిగ్గా 2018 ఎన్ని కలకు ముందు బీఆర్‌ఎస్‌లో చేరి ఎమ్మెల్యే అయ్యారు. 2023లోనూ గెలు పొందారు. కానీ బీఆర్‌ఎస్ అధికారంలో కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డ ఆయన.. తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సికింద్రాబాద్ ఎంపీగా పోటీచేసి నప్పటికీ ఓటమి పాలయ్యారు. అయినా సరే అధికార పార్టీలో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిం చకుండా మరొకసారి వివాదాల్లో చిక్కుకున్నారు. ప్రభు త్వ భూమి రక్షణకు అధికారులు నిర్మిస్తున్న గోడను కూల్చివేయడంతో ఆయనపై కేసు నమోదైంది. అప్ప టినుంచి పలువురు అధికారులపై ఆయన 'నేను లోక ల్.. అధికారులు వస్తుంటారు పోతుంటారని' వ్యాఖ్యలు చేశారు. హైడ్రాతో అక్రమ నిర్మాణాలు, కబ్జాలపై ఉక్కుపాదం మోపిన సీఎం రేవంత్ సర్కార్ కూడా 'దానం'పై కేసుకు వెనుకాడలేదు.ఆ ఘటన సమసిపోయినా తీరుమారని దానం.. బీఆర్‌ఎస్‌కు అనుకూ లంగా, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.

**పార్టీపై, హైడ్రాపై విమర్శలు**

సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ నేతలు చురుగ్గా పనిచేయడం లేదని దానం విమర్శలు చేయడంపై పార్టీ పెద్దలు సీరియస్ అయినట్టు తెలిసింది. హైడ్రా వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ తగ్గుతోందని, ఈ కార్ రేసింగ్ వల్ల నగర బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని పోల్చడం గమనార్హం. హైడ్రాతో పార్టీకి కూడా నష్టం జరుగుతుందని ఆయన పదేపదే చెప్పడం, అదే సందర్భంలో కేసీఆర్ భోళాశంకరుడని, కొందరివల్ల మాత్రమే బీఆర్‌ఎస్‌కు నష్టం జరిగిందని పేర్కొనడం వంటి పరిణామాలు అనేక సందేహాలకు కారణంగా మారాయి. గత కొంతకాలంగా పార్టీలో ప్రాధాన్యత దక్కడం లేదని దానం కొందరితో బహిరంగంగా అన్నట్టు తెలిసింది. ఓ అధికారి విషయంలోనూ తన పంతం నెగ్గించుకోలేకపోయాననే అక్కసుతోనూ దానం ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌ను, సర్కారు తీరును తప్పుబట్టడాన్ని కాంగ్రెస్ పెద్దలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. అధిష్టానమే చర్యలు తీసుకుంటారా? లేక స్వచ్ఛందంగా పార్టీ నుంచి తప్పుకుంటారా? తప్పుకుంటే బీఆర్‌ఎస్‌లో మళ్లీ చోటుంటుందా అన్నది వేచిచూడాలి.

## స్పేడెక్స్ ఉపగ్రహాలు మరింత దగ్గరికి..

తీసుకొచ్చి.. ఆపై 3 మీటర్లకు ఈ దూరాన్ని తగ్గించింది. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం తిరిగి రెండు ఉపగ్రహాలను సురక్షితమైన దూరానికి జరిపినట్లు పేర్కొంది. ఈ డేటాను విశ్లేషించిన తర్వాత డాకింగ్ ప్రక్రియ చేపడతామని ఇస్రో ప్రకటించింది. అంతకు ముందు స్పేడెక్స్ ఉపగ్రహాల చిత్రాలను కూడా ఎక్స్‌లో పోస్టు చేసింది. ఆదివారం తెల్లవారు జామున 3.10 సమయంలో తొలుత ఈ ఉపగ్రహాలను 105 మీటర్ల దగ్గరికి చేర్చారు. అనంతరం అవి చేతులు కలపడానికి సిద్ధంగా ఉన్నాయని ఇస్రో పేర్కొంది.నింగిలో డాకింగ్ కోసం జంట స్పేడెక్స్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించింది. అవి 'హోల్డ్' దశలో ఉన్నాయి. ఎస్‌డీఎక్స్01 (ఛేజర్), ఎస్‌డీఎక్స్02 (టార్గెట్) అనే ఈ రెండు ఉపగ్రహాలను గత నెల 30న పీఎస్‌ఎల్‌వీ రాకెట్ ద్వారా 475 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నెల 7, 9 తేదీల్లో వీటిని అనుసంధానం (డాకింగ్) చేసేందుకు నిర్ణయించినప్పటికీ.. వివిధ కారణాల వల్ల అది వాయిదాపడింది. ఆ ప్రక్రియ ఇప్పుడు జోరుగా జరుగుతోంది.

# ఢిల్లీ సీఎం రేసులో లేను

### కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రమేశ్ బిధూడీ

**ఢిల్లీ:** మాజీ ఎంపీ రమేశ్ బిధూడీని భాజపా ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నిర్ణయించిందని ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలోనే కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రమేశ్ తాజాగా స్పందించారు. సీఎం రేసులో తాను లేనని క్లారిటీ ఇచ్చారు."భాజపా పట్ల ఎంత విశ్వాసంగా ఉంటానో.. అంతే ప్రజల పట్ల ఉంటున్నాను. నేను సీఎం అభ్యర్థి అంటూ ప్రచారం చేస్తున్నారు. అవన్నీ వాస్తవాలు కాదు. పార్టీ అన్ని వేళల నాకు అండగా ఉంది. నాపై విశ్వాసంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించింది. అందుకే రెండు సార్లు ఎంపీగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచా. మరోసారి మీకు సేవ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ప్రజల సేవకుడిగా పని చేస్తూనే ఉంటా" అని విలేకరుల సమావేశంలో రమేశ్ బిధూడీ పేర్కొన్నారు.కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్, భాజపా ఒకదానిపై మరొకటి తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నాయి. తమకు అందిన సమాచారం మేరకు రమేశ్ బిధూడీనే భాజపా తన సీఎం అభ్యర్థిగా నిర్ణయించిందని అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. భాజపా తన అభ్యర్థిని ప్రకటించిన అనంతరం ఢిల్లీ అభివృద్ధి, ఇతర అంశాలపై సీఎం అభ్యర్థులు చర్చలో పాల్గొనాలని కమలం పార్టీకి సవాల్ విసిరారు. దీనిపై తాజాగా స్పందించిన రమేశ్ ఈ వ్యాఖ్యాలు చేశారు.ఇదిలా ఉండగా.. ఢిల్లీ సీఎం అతిశీ ఇంటిపేరు లక్ష్యంగా రమేశ్ బిధూడీ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించడం తీవ్ర దుమారం రేపింది.

# అహంకారం మంచిది కాదు

### సీఎం స్టాలిన్‌పై గవర్నర్ మండిపాటు!

**చెన్నై:**తమిళనాడు లో అధికార డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్‌ఎన్ రవికి మధ్య కొంతకాలంగా భేదాభిప్రాయాలు తలెత్తుతున్న విషయం తెలిసిందే. ఇటీవల శాసనసభ తొలి సమావేశం సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించలేదన్న కారణంతో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ నిష్క్రమించారు. ఈ పరిణామం కాస్త గవర్నర్‌కు, సీఎం ఎంకే స్టాలిన్‌కు మధ్య విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రికి అంత అహంకారం మంచిది కాదంటూ తమిళనాడు రాజ్‌భవన్ తాజాగా పేర్కొంది."జాతీయ గీతాన్ని గౌరవించాలని, రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక విధులను నిర్వర్తించాలని చెప్పడాన్ని అసంబద్ధ చర్యగా, చిన్నపిల్లల చేష్టగా సీఎం స్టాలిన్ పేర్కొన్నారు.

# బీజేపీ నేతలూ..రాష్ట్రాభివృద్ధికి సహకరించండి




అవసరముంది. ఒకప్పుడు రెండోస్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. నేడు 9వ స్థానానికి పడిపోయింది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు కలిసి పోరాడుతున్నాయి. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదు.. ప్రపంచస్థాయి నగరాలతో" అని రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యాసాగర్‌రావుతో 40 ఏళ్లు కలిసి పనిచేశానని.. ఆయనతో ఏనాడూ మనస్పర్థలు రాలేదని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని.. మనస్పర్థలు మాత్రం ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏబీవీపీ, భాజపా ఎదుగుదలకు విద్యాసాగర్‌రావు ఎంతో కృషి చేశారన్నారు. గోదావరి జలాలను మళ్లిస్తే తప్ప తెలంగాణ బతుకు లేదని ఎన్నో ఏళ్ల క్రితమే విద్యాసాగర్‌రావు చెప్పారని గుర్తుచేశారు. రాయలసీమకూ 100 టీఎంసీలు తరలించాలని ఆయన ఆకాంక్షించారన్నారు.నేతలు ఎవరు ఏ పార్టీలో ఉన్నా జాతీయ భావన ఉంటుందని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా.. భారతీయతను వదులుకోకూడదని అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు మాట్లాడారు. శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషిచేశారని.. అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని భాజపా తీర్మానం చేసిందన్నారు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని ఆడ్వాణీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని సమర్థంగా తెరకెక్కించారన్నారు. ఇంకా దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని.. దానికి పరిష్కారం చూపాలన్నారు. యువతలోని శ్రమశక్తిని బయటకు తీయడమే ఇప్పటి నేతలకు అసలైన సవాల్ అని చెప్పారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 'హైడ్రా' ఆలోచన అభినందనీయమని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ.వేల కోట్ల విలువైన సంపద ఉందని.. దాన్ని వెలికితీసి వారి అభివృద్ధికి వినియోగించాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజన భూ సమస్యల పరిష్కారానికి ఓ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.

## తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాల ను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని అన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కౌశిక్.. ఏందీ దాదాగిరి?

మాటా మాటా పెరిగి పరస్పరం తోసు కున్నారు. అక్కడే ఉన్న నాయకులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినా, కౌశి క్‌రెడ్డి వెనక్కి తగ్గకపోవడంతో సమావేశం నుంచి పోలీసులు బయటకు లాక్కెళ్లారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఎదుటే ఈ గొడవ జరిగింది. అనంతరం కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన సంజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు.

## ఆంధ్రా,తెలంగాణలు నీటి వివాదాలను పరిష్కరించుకోవాలి

వ్యాఖ్యానించారు. డబ్బు లూటీ చేసే వాళ్లు కొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని.. ప్రజలు వారికి ఓట్లు కూడా వేస్తున్నారని చెప్పారు. నాయకులు, అధికారులు కలిసి పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగా తాను మారలేదన్నారు. పేదవారికి సాయం చేసే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. దేశ అభివృద్ధి కోసం భాజపా కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత

పెట్టడం లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు."హైదరాబాద్‌లో స్థలం ఉండి ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత ఉంటుంది. ఇల్లు లేని వారందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. జిల్లాల నుంచి వలస వచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. వీటి పంపిణీలోనూ ఆదర్శంగా నిలుస్తాం. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ న్యాయం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను పూర్తి చేస్తాం. ఈ విషయంపై గుత్తేదారులతో మాట్లాడతాం. పూర్తయిన ఇళ్లను లాటరీ వేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తాం" అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మాజీ ఎంపీ మందా జగన్నాథం ఇకలేరు

సీఎం సానుభూతిని తెలియజేశారు.. నాగర్ కర్నూల్ లోకసభ సభ్యునిగా, సామాజిక, తెలంగాణ ఉద్యమకారునిగా మందా జగన్నాథం పాత్ర తెలంగాణ రాష్ట్రంలో మరువురానిదన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జగన్నాథం మరణం తెలంగాణకు తీరని లోటు అని అన్నారు.

## పేదలపై భాజపాది కపటప్రేమ



వెళ్లలేదు. కానీ, ప్రస్తుతం వారి చుట్టూ తిరుగుతోంది. ఎన్నికల్లో వారి ఓట్లు పొందేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఒకవేళ.. ఎన్నికల్లో భాజపా గెలిస్తే ఢిల్లీలోని అన్ని మురికివాడలను కూల్చి వేస్తుంది. అక్కడి ప్రజలపై ఆ పార్టీకి ఎలాంటి ప్రేమ లేదు" అని విలేకరుల సమావేశంలో కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు."భాజపా ధనవంతుల పార్టీ. అలాంటి నేతలు మురికివాడల్లోని ప్రజల గురించి ఎందుకు పట్టించుకుంటారు..? వారిని చులకనగా చూస్తుంటారు. ఎన్నికల వేళ.. వారి ఓట్లతోనే భాజపాకు పని. ఆ తర్వాత వారి భూములను లాగేసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా మురికివాడల్లోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అదే సమయంలో ఆయన నన్ను ఉద్దేశిస్తూ వాడిన పదజాలం అభ్యంతరకరంగా ఉంది. ఆయనతో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు. నేను ప్రజల ప్రయోజనాల కోసమే రాజకీయాల్లోకి వచ్చాను" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

## చల్లారని దావాగ్ని

వ్యాపిస్తున్నాయి. పాలిసేడ్స్ ఫైర్‌ను 11శాతం అదుపు చేయగలిగినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇది బ్రెంట్‌వుడ్ వైపు మళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోనే లిబ్రోన్ జేమ్స్, ఆర్నాల్డ్, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నివాసాలు ఉన్నాయి. ఇక్కడి పరిస్థితి కారణంగా ఆమె తన చిట్టచివరి విదేశీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఇక మరోవైపు ఎటోన్ ఫైర్ మాత్రం కట్టడి కాలేదు హాలీవుడ్ స్టార్లు లాస్‌ఏంజెలెస్‌లో జలాలను ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేయడంతో.. ఇప్పుడు వేల ఇళ్లను మంటల బారి నుంచి కాపాడేందుకు నీటి కొరత ఎదురవుతోంది. ఈ స్టార్లు తమకు కేటాయించిన నీటి కంటే కొన్ని రెట్లు అదనంగా వాడేసుకొని తమ గార్డెన్లను పెంచుతున్నరాని డెయిలీ మెయిల్ కథనంలో పేర్కొంది. 2022 నుంచి లాస్ ఏంజెలెస్‌లో నీటి వినియోగంపై ప్రభుత్వం కఠిన నిబంధనలు విధించింది. ఎవరైనా సరే తమ తోటకు నీరు పెట్టాలంటే.. వారానికి రెండు సార్లు ఎనిమిది నిమిషాలు మాత్రమే వాడుకోవాలి.నటి కిమ్ కర్దాషియన్ ది ఓక్స్‌లోని తన 60 మిలియన్ డాలర్ల ఇంటి చుట్టు తోటను పెంచేందుకు తనకు కేటాయించిన నీరు కంటే 2,32,000 గ్యాలెన్లను అదనంగా వాడుకొన్నట్లు అధికారులు గుర్తించారు. కండల వీరుడు సిల్వెస్టర్ స్టాలోన్, కెవిన్ హార్ట్ వంటి వారు అదనంగా నీరు వాడుకుని జరిమానాలు చెల్లించారు. కార్చిచ్చు ప్రారంభమైన ప్రదేశానికి దగ్గర్లోనే కిమ్ కర్దాషియన్ ఇల్లు ఉంది. తాజాగా ఆమె కూడా ఇంటిని ఖాళీ చేసింది.కొందరు హాలీవుడ్ స్టార్లు గంటకు 2,000 డాలర్లు చెల్లించి.. ప్రైవేటు ఫైర్‌ఫైటర్లను నియమించుకున్నారు. ప్రస్తుతం లాస్ ఏంజెలెస్ నగరంలో దాదాపు 57 వేల ఇళ్లకు కార్చిచ్చు ముప్పు పొంచి ఉందని అంచనాలున్నాయి.పసిఫిక్ పాలిసేడ్స్‌లో అన్ని హైడ్రెంట్లు పనిచేస్తున్నాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ వాటర్ అండ్ పవర్ పేర్కొంది. కానీ, 20శాతం హైడ్రెంట్లలో నీటి ప్రెజర్ చాలడంలేదని పేర్కొంది. కొన్ని చోట్ల ట్యాంకర్లతో నీటిని తరలిస్తున్నట్లు పేర్కొంది.




# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చారిత్రాత్మకం

చేసి ఉండాలని తెలిపారు. వ్యవసాయ కూలీలకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా అందలేదని వివరించారు. పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ముందుకు వెళ్లలేదని అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు 90 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండేవని, అధికారంలోకి వచ్చాక కేవలం 49వేల కొత్త కార్డులు మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలోఅర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని, ఇంతమంది అర్హులు అయితే అంతమందికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యులను కూడా రేషన్ కార్డులలో చేరుస్తామని అన్నారు. ఈనెల 26 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. తినడానికి యోగ్యం లేని బియ్యాన్ని ఇవ్వడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల రేషన్ బియ్యం పంపిణీలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తున్నామని తెలిపారు. వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తామని వివరించారు. రూ. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మొదటగా ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేనివారికి ఈ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మధ్యలో వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు వాడకుండానే రాష్ట్రవ్యాప్తంగా ఈ వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎటువంటి కటింగు, కోత లేకుండా పౌరసరఫరాల శాఖ ద్వారా విజయవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. దొడ్డు వడ్లు విక్రయించిన రైతులకు మూడు రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లించామని తెలిపారు. సన్న వడ్లకు మరో రూ. 500 బోనస్ అందజేశామని వివరించారు. ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రొండ్లవాగు, పత్తిపాక, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. నీటి లభ్యత ఉన్న ఏ సాగునీటి పథకాన్ని అయినా ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తామని వివరించారు. పథకాల అమలుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ వాణిజ్య శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు తాపత్రయపడేది పేదవాళ్ల సంక్షేమం కోసమేనని అన్నారు. సమన్వయంతో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేయాలని అధికారులను కోరారు. అర్హత గల ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, యోగ్యత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందజేయాలని కలెక్టర్లకు సూచించారు. అర్హుల గుర్తింపులో పొరపాటుకు తావు ఇవ్వరాదని అన్నారు. లబ్ధిదారుల గుర్తింపులో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇది ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఏవైనా ఆటంకాలు కలిగించినా, అధికారులపై దాడులు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వ్యవసాయదారులకు రైతు భరోసా తో పాటు వ్యవసాయ కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదేనని అన్నారు. పార్టీలకు అతీతంగా సలహాలు, సూచనలు కోరామని తెలిపారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రజలు రేషన్ కార్డులకు నోచుకోలేదని తెలిపారు. పేదల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని తెలిపారు. 6 గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర లేదన్నారు. పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీలు టీ.జీవన్ రెడ్డి, టీ.భాను ప్రసాదరావు, ఎల్.రమణ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంగుల కమలాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పాడి కౌశిక్ రెడ్డి, విజయ రమణారావు, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, అరుణ శ్రీ, అఖిల్ మహజన్, లక్ష్మీ కిరణ్, అబ్దుల్ అజీజ్, భీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చైనాలో హెచ్‌ఎంపీవీ తగ్గుముఖం




**బీజింగ్(జనంసాక్షి):**చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలు కొంత కాలంగా కలవరం రేపుతున్న విషయం తెలిసిందే.ముఖ్యంగా ఉత్తర చైనా ప్రాంతంలో హెచ్‌ఎంపీవీ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోందనే కథనాలు వెలువడ్డాయి. దీంతో ఈ వైరస్ వ్యాప్తి విషయంలో అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే, ఉత్తర ప్రాంతంలో హెచ్‌ఎంపీవీ ఇన్ఫెక్షన్ రేటు ప్రస్తుతం తగ్గుముఖం పడుతోందని చైనా (అఫ్త్రతినిజీ) ఆరోగ్యశాఖ అధికారులు తాజాగా వెల్లడించారు."హెచ్‌ఎంపీవీ కొత్త వైరస్సేం కాదు. మెరుగైన నిర్ధరణ పరీక్షలు అందుబాటులోకి రావడంతో గత కొన్నేళ్లుగా ఈ కేసుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం పాజిటివ్ కేసుల రేటు హెచ్చు తగ్గులకు లోనవుతోంది. ఉత్తర చైనాలో ఈ రేటు తగ్గుతోంది. 14 ఏళ్లు, అంతకంటే తక్కువ వయసు వారిలో పాజిటివ్ కేసుల రేటు తగ్గడం ప్రారంభమైంది" అని చైనా సీడీసీ పరిశోధకురాలు వాంగ్ లిపింగ్ వెల్లడించారు. చైనాలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శ్వాసకోశ వ్యాధులు.. తెలిసిన వ్యాధికారకాల వల్లే సంభవిస్తున్నాయని, కొత్త అంటువ్యాధులేవీ బయటపడలేదన్నారు.దేశవ్యాప్తంగా క్లినిక్‌లు, అత్యవసర విభాగాల్లో జ్వరసంబంధిత రోగుల సంఖ్య పెరుగుతోందని.. కానీ, గతేడాది ఇదే వ్యవధితో పోలిస్తే ఇప్పటికీ తక్కువే ఉందని చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ మెడికల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ గావో జిన్‌కియాంగ్ చెప్పారు. జనవరి చివరినాటికి దేశవ్యాప్తంగా ఫ్లూ ఇన్ఫెక్షన్లు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావి స్తున్నట్లు కమిషన్ ప్రతినిధి హు కియాంగ్‌కియాంగ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. భారత్‌లోనూ కొన్ని హెచ్‌ఎంపీవీ కేసులు వెలుగు చూడగా.. పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# నిరుద్యోగ యువతకు రూ.8,500

**- నిరుద్యోగులకు యువ ఉడాన్ యోజన పథకం కింద అందజేత**

**- ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ వరాల జల్లు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఢిల్లీ ఎన్నికలు మరికొన్ని వారాల్లో జరగనుండటంతో ప్రచారాన్ని ఉధృతం చేసింది.నిరుద్యోగులకు యువ ఉడాన్ యోజన కింద రూ.8,500 ఇస్తామని ప్రకటించింది. ఇది ఉచితంగా ఇచ్చే మొత్తం కాదని వెల్లడించింది. ఆ పార్టీ నేత సచిన్



పైలట్ మాట్లాడుతూ "ఏదైనా కంపెనీ లేదా ఫ్యాక్టరీలో తమకు ఉన్న నైపుణ్యాలను చూపించిన యువతకు ఆర్థిక సాయం చేస్తాం. వారు ఈ కంపెనీల నుంచి ఆ సొమ్మును పొందుతారు. ఇది ఇళ్లల్లో ఖాళీగా కూర్చొనేవారికి ఉచితంగా సొమ్ములు ఇచ్చే పథకం కాదు. ప్రజలు శిక్షణపొందిన రంగాల్లో స్థిరపడేలా సాయం చేయడానికే ఈ పథకం తెచ్చాము" అని పేర్కొన్నారు.ఇప్పటికే జనవరి 6వ తేదీన ప్యారీ దీదీ యోజనను కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ విజయం సాధిస్తే.. ఈ పథకం కింద మహిళలకు రూ.2,500 ఇస్తామని పేర్కొంది. జనవరి 8వ తేదీన పార్టీ జీవన్ రక్షా యోజనను ప్రకటించింది. దీని కింద రూ.25 లక్షల వరకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన పోలింగ్ జరుగుతుంది. ఓట్లను ఫిబ్రవరి 8వ తేదీన లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు.

# పాలమూరు ప్రజల రుణం తీర్చుకుంటాం

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- ఇతర ప్రాజెక్టులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**బిజినేపల్లి, జనవరి 12 (జనంసాక్షి) :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ను పూర్తి చేసి పాలమూరు జిల్లా రైతుల, ప్రజల రుణం తీర్చుకుంటామని, ప్రజా ప్రభుత్వం లో ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు, ఆదివారం మండలంలోని షాయినిపల్లి గ్రామంలో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం, పాలెం గ్రామంలో 33/11 విద్యుత్ ఉప కేంద్రానికి భూమి పూజ చేశారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు, మార్కండేయ ఎత్తిపోతల పథకం ద్వారా 18 గిరిజన తండాలు, ఐదు గ్రామాల్లోని7310 ఎకరాల ఆయకట్టుకు సాగునీరుతోపాటు ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం అని మనసుపెట్టి పనిచేసే రానున్న ఐదు సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన అన్నారు, తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. 38వేల కోట్లతో మొదలుపెట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. ఈ ఐదు సంవత్సరాలల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు ఇవ్వాలని దుష్ప్రచారం చేసిన రాజకీయ నాయకుల చెంపలు చెల్లుమనే విధంగా రైతు భరోసా పెట్టుబడి పదివేల నుంచి 12 వేలకు పెంచుతూ ప్రజాప్రభుత్వం రైతులకు ఇవ్వబోతుందని ఆయన తెలిపారు, రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 వేలు ఇస్తున్నామని, ఈ నెల 26 నుంచి ప్రక్రియ మొదలు కాబోతుందని ఆయన తెలిపారు, రైతులకు ఇస్తున్న ఉచిత కరెంటు సబ్సిడీ డబ్బులను రైతుల తరఫున ప్రభుత్వం ఏడాదికి రూ 12 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లిస్తుందన్నారు, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ను గృహజ్యోతి పథకం ద్వారా గత మార్చి ఒకటి నుంచి అమలు చేసినామని, డిస్కంలో పై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం ఆ డబ్బులను చెల్లిస్తుందన్నారు, రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంతోపాటు పంట బీమా, రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందన్నారు, ఎలాంటి పైరవీలు లేకుండా దళారుల బెడద లేకుండా అవసరం ఉన్న చోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు, విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారానికి 1912 నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. రైతులకు విద్యుత్ అవసరాలు ఉన్నవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కావలసిన సామాగ్రిని రూపాయి ఖర్చు లేకుండా ఎలాంటి పైరవి లేకుండా అందజేయడానికి కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు సాగుతున్నామన్నారు, సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్న అన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలని వడ్డీ లేని రుణాలు ఏడాదికి 20 వేల కోట్లు ఐదు సంవత్సరాల లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని వడ్డీ లేని రుణాలతో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆర్థికంగా నిలదొక్కు కోవాలని ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు, 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు, పాలమూరు జిల్లాలో యువతకు ఉపాధికావలసినా అన్ని సహాయ సహకారాలను ప్రజా ప్రభుత్వ అందిస్తుందని తెలిపారు, పాలమూరు జిల్లా ప్రజా ప్రభుత్వానికి ప్రీతి ప్రాంతమని పాలమూరు జిల్లా అభివృద్ధి చెందిత యావత్తు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు, మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక పెద్ద చరిత్ర ఉందని గత ప్రభుత్వంలో గిరిజన రైతులను హింస చేసిన ఘటనను ఆయన గుర్తు చేశారు, అనంతరం లట్టుపల్లి గ్రామానికి చెందిన గిరిజన యువతి కి ఎంబీబీఎస్ చదవడానికి 40000 ఆర్థిక సహకారాన్ని ఆయన అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్, ఓబెద్దుల కొత్వాల్, జిల్లా అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, వెంకట్ స్వామి, తిరుపతయ్య, శంకర్, వేణు, వాలియా నాయక్, శ్రీనివాస్ గౌడ్, ఖలీల్, అంజి, వెంకటేష్ గౌడ్ పండ్ల భాష, నజీర్, మాన్య నాయక్, భగవంతు గౌడ్, సైదులు, తదితరులు ఉన్నారు

## సంక్రాంతి శుభాకాంక్షలు : మంత్రి కొండ సురేఖ



**వరంగల్ బ్యూరో, జనవరి 12 (జనం సాక్షి) :** భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో, సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని మంత్రి యువతను కోరారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని మంత్రి సురేఖ భగవంతుని ప్రార్థించారు.

## మందా జగన్నాథం మృతి పట్ల జూపల్లి సంతాపం

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర సంతాపం తెలిపారు. అనారోగ్యంతో అయన మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మందా జగన్నాథం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని.. వారికి భగవంతుడు ధైర్యాన్ని, శక్తిని ఇవ్వాలని కోరుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారు సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో కొనసాగి ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు నిరంతరం సేవలందించారు అని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న జగన్నాథం మృతి తీవ్ర విచారం కలిగించిందని తెలిపారు.

# లబ్ధి కోసమే జమిలి ఎన్నికలు

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు
- ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలి : తమ్మినేని




**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో కుట్రకు తెరలేపిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. ఆ పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములుతో కలిసి ఆయన మాట్లాడారు. బటాబటి మెజార్టీ ఉన్నా, ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లును అమోదింపజేసేందుకు 189వ రాజ్యాంగ సవరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని ఆయన విమర్శించారు. ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందదనే ఉద్దేశంతో సెలెక్ట్ కమిటీకి పంపిందని గుర్తు చేశారు. ఇప్పటికే దేశంలోని చిన్నా చితక పార్టీలను నయానా, బయానా బెదిరిస్తూ, బుజ్జగిస్తూ బిల్లు ఆమోదం పొందేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. దేశంలోని లౌకిక పార్టీలన్ని ఒక్కతాటిపైకి వచ్చి పార్లమెంట్‌లో వన్‌నేషన్... వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బిల్లుకు ఆమోదముద్ర పడితే దేశంలోని ప్రాంతీయ పార్టీల ఉనికికే ప్రమాదకరమని హెచ్చరించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ దీనిపై తన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఎలక్షన్ కండక్ట్ రూల్స్‌లో మార్పులు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇండియాబ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలను అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం అందుకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు 10 శాతం సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అనడం సరికాదన్నారు. జనాభా దామాషా ప్రకారం రెండు వర్గాలకు 25 శాతం నిధులు చెందుతాయని గుర్తు చేశారు. భట్టి వెంటనే తన ప్రకటనను విరమించుకొని పూర్తి స్థాయి నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడారు. కొత్త మున్సిపాల్టీల్లో గ్రామాలు విలీనమైన సందర్భంలో ఉపాధి హామీ హక్కు కోల్పోయి పేదలు నష్ట పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహాసభ మొదటి రోజైన 25న సంగారెడ్డిలోని ఇన్స్‌పెక్షన్ బంగ్లా నుంచి చౌరస్తా వరకు ప్రజాప్రదర్శన, భారీ బహిరంగసభ ఉంటుందని తెలిపారు. 17న ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో అరుణపతాకాల్ని ఆవిష్కరించడం ద్వారా మహాసభలో అందరూ పాల్గనాలనే సందేశాన్ని అందించనున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.

# మూలాలు మరవొద్దు

- భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం
- మాతృభాషను ప్రేమిద్దాం.. ప్రకృతిని కాపాడుకుందాం
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- 'ద వెన్యూ' ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్'లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లిని, జన్మభూమిని, మాతృదేశాన్ని మరవకూడదన్నారు. మనం తెలుగులోనే మాట్లాడుకుందామని, ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దని కోరారు. వారి సంస్కృతికి బానిసలు కావద్దని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు.

అంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను శ్రీ వెంకయ్యానాయుడు గారు తన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది. శ్రీ వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని తుమ్మల సంపత్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని ఆముదాల మురళి వివరించారు. తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్ళకు కట్టేలా తమ గానము, జానపద నృత్య ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బృందం అలరించింది. తెలుగు పద్యగానంతో విష్ణుభట్ల కార్తీక్ అలరించాడు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి, మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'వండని వంటలు', రఘోత్తమరెడ్డి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను వెంకయ్యానాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ సిఎం రమేశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, వై.ఎస్.చౌదరి, డీఆర్డీవో పూర్వఛైర్మన్ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.




## దామోదర్ యాదవ్‌కు సన్మానం

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ తెలంగాణ ఇంచార్జ్ దామోదర్ సింగ్ యాదవ్ క్యాడర్ ఆఫీసర్స్ యాదవ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ స్టార్ట్ అప్ సికింద్రాబాద్లోని సంతోష్ హోటల్లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దామోదర్ యాదవ్ గారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ది ఆర్ ప్రకాష్ యాదవ్. ప్రెసిడెంట్ పోల విజయకుమార్ యాదవ్ అడ్వైజర్ ఎం గోపాల్ యాదవ్, స్టేట్ ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఏంబి విజయ్ కుమార్ యాదవ్ టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. మల్లేష్ యాదవ్. తిరుపతి యాదవ్. ఎదరులు పాల్గొన్నారు.. దామోదర్ యాదవ్ మాట్లాడుతూ. నేటి యువతకు. ఇలాంటి సంస్థలు జీవితాన్ని ఇవ్వడం చాలా గర్వకారణం అని తెలియజేశారు..

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో కోట్ల రూపాయల కుంభకోణం?

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ప్రారంభమైన 2015 నుండి అక్రమాలు కొనసాగుతున్న ఆరోపణలు ఉన్నాయి. పవర్ ప్లాంట్ లో విలువైన సామాగ్రి లు,స్క్రాబ్ మాయం చేసిన కేటుగాళ్ళు.... గుట్టుగా మాయం చేసి కోట్లలో అక్రమార్కులు వెనకేసుకున్నారు. జిల్లాలో తాజా పరిణామాలతో భయంకరమైన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏళ్లుగా అదే ప్రాజెక్టులో విధులు నిర్వహించి సీఐ స్థాయి అధికారులు కోట్లు కొల్లగొట్టారు. 100 కోట్ల స్కాంలో కీలకంగా ఉన్న ఓ అధికారి .... మాజీ సీఎండీకి సన్నిహితుడిగా ప్రచారంలో ఉన్నది. స్క్రాబ్ దందాలో ఓ అధికారి రూ.50 కోట్ల దాకా అక్రమ సంపాదన... ప్లాంట్ లో నిజాయితీగా ఉండే వారిపై అక్రమంగా కేసులు పెడుతూ బెదిరింపులు చేసారు అనే ఆరోపణలు ఉన్నాయి. ఇంటిలెజెన్స్ ఎస్పీ కవిత డీజీపీ కార్యాలయానికి అటాచ్ వెనుక బిగ్ ట్విస్ట్ ఉన్నట్టు తెలుస్తోంది. తమ భాగోతం బయటపడకుండా అవినీతి నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం ఉన్నది. నిజాయితీగా పేరున్న అధికారిపై అవినీతి మచ్చను అంటించిన అక్రమార్కులున్నారని తెలుస్తోంది. జిల్లాలో పలు వ్యవస్థల్లో అక్రమాలు, అవినీతి వెలికితీసి ఉన్నతాధికారులకు ఇంటెలిజెన్స్ ఎస్పీ కవిత రిపోర్ట్ పంపినట్టు తెలుస్తోంది. వైటీపీఎస్ కోట్ల కుంభకోణంపై ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసే క్రమంలో ఈ విషయాలు బయటపడినట్టు తెలుస్తోంది. ఏళ్ళుగా ఒకే శాఖలో ఉంటూ ఉన్నతాధికారులను లొంగదీసుకుని కొందరు కింది స్థాయి సిబ్బంది బెదిరింపులకు గురి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే మరిన్ని వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. తిలాపాపం... తలా కొంచెం అన్నట్టు వైటీపీఎస్ లో కొందరు అవినీతి సిబ్బంది పంచుకున్నారు. ఇందుకు నిదర్శనమే గతేడాది వాడపల్లి వద్ద భారీగా పట్టుబడ్డ వైటీపీఎస్ స్క్రాబ్. వైటీపీఎస్ అల్యూమినియం షీట్ల దొంగతనం కేసులో ఒక కోటి 49 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టు అంచనా వ్యయం 25 వేల కోట్ల నుండి 30 వేలకు పైగా పెరిగిపోతోంది.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో రూ.15 వేల కోట్ల దోపిడీ జరిగిందని స్వయంగా శాసన సభలో ధ్వజమెత్తిన సీఎం రేవంత్‌రెడ్డి ఈ పరిస్థితి నంతా గమనించిన వాళ్ళు ఇంటలీజెన్స్ ఎస్పీ కవిత మీద ఆరోపణలు చేశారు, అని అప్రమత్తం అయ్యారని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని విషయం పైన విచారణకు ఆదేశాలు జారీ చేస్తే నిజాలు బయట పడతాయి.





## ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం

**దస్తూరాబాద్ జనవరి 12 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం 2000 - 2001 పదవ తరగతి గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో అప్పటి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి సార్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేపించి కార్యక్రమం ను మొదలు పెట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ తన మాటల్లో విద్యార్థుల భవిష్యత్ ఎలా ఉండాలో అలా ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు వారికి ఉన్న బంధం గురించి తెలిపారు. విద్యార్థులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ వారికి ఉన్న బంధాలను గుర్తుచేసుకుని, అలనాటి మధుర జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు అందరు కలిసి గురువులకు శాలువాతో సన్మానం చేసి, వారికి మెమెంటోను బహూకరించారు. అనంతరం విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుని అట పాటలతో కేరింత లతో ఈ కార్యక్రమం ను విజయవంతం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అలనాటి ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రఘునాథ్, సదానందం, వెంకటరమణ, శంకర్, సురేష్ చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ సంగనభట్ల నరసయ్య గారు వెలువరించిన కవితా సంపుటి సమాంతర రేఖలు. చాలా కాలం నుంచి ఆయన కవితలు రాస్తూనే ఉన్నా వాటిని ప్రత్యేకంగా ఒక సంపుటిగా తేలేదు. ఆలస్యం అమృతమైనా సాహసించి ఒకేసారి రెండు కవితా సంపుటుల్ని దివ్వె నేత్రాలు, సమాంతర రేఖలు వెలువరించడం అభినందనీయం. సాహితీ లోకానికి పరిశోధకుడిగా పండితుడిగా తెలివాహాతో చరిత్రకారుడిగా పరిచయం అయినా ప్రస్తుత కవితా సంకలనం సమాంతర రేఖలతో కవిగా ఆయనలోని మరో పార్శ్వాన్ని దర్శించే అవకాశం కలిగింది.

జనంసాక్షి




సంప్రదాయాన్ని అభిమానించినా ఆధునికతని నిరసించని సహృదయుడు, అభ్యుదయ భావుకుడు సంగనభట్ల నరసయ్య. ఈ సంపుటిలో మొత్తం 31 కవితలు ఉన్నాయి. దివ్వె నేత్రాల్లో కొన్ని

# సంగనభట్ల - సమాంతర రేఖలు

పద్యాలు ఉన్నా ఇందులో మాత్రం అన్నీ వచన కవితలే ఉన్నాయి. అవన్నీ సమకాలీన సమస్యలకు స్పందనగా వెలువరించినవే. మతం పేరుతో మానవత్వాన్ని, భిన్నత్వంలో ఏకత్వం అన్న భావాన్ని మరిచిన మతోన్మాదులకు బోధగా "మతములనడి మత్తులోన కూల్ప నేర్పు గుళ్ళు, ఎవరి మతములోనైతేం క్షమియంతురా దేవుళ్ళు" అని ప్రశ్నిస్తాడు. మతాల ప్రాథమిక సూత్రాలని అవగాహన చేసుకోకుండా వ్యవహరించే వారికి ఇదొక హెచ్చరిక. ఇవాళ కవులు పెరిగారు, కవితా సంకలనాల సంఖ్య పెరిగింది. కానీ తీసుకున్న వస్తువును కవిత్వంగా మలచడానికి అవసరమైన భాషా పరిజ్ఞానం కాని, అభివ్యక్తిలో ప్రత్యేకతగానీ కనిపించడం లేదని పైగా అర్థం కాకుండా రాయడం అనేది గొప్ప విషయంగా భావిస్తున్న కొంతమందిని ఉద్దేశిస్తూ "నేను కవినయ్యాను, శబ్దం మీద అధికారం సంపాదించావా అనకండి, అర్థం అక్కర్లేనిది ఈనాటి కవిత్వం, ఆనందం అవుట్ డేటెడ్" అంటూ సెటైర్లు విసిరారు. సముద్రాన్ని చాలామంది గంభీరతకు పోలికగా తీసుకుంటారు కానీ నరసయ్య గారు దాన్నొక ఫ్యూడల్ వ్యవస్థకు ప్రతీకగా తీసుకోవడం గమనార్హం. ఇక్కడ కవి పరిశీలన ప్రత్యేక దృష్టి భేష్ అనిపిస్తుంది ఓహ్ ఈ సముద్రం అనే కవితలో "ఈ సముద్రం ఎంత భయంకరంగా ఉంది మూడొంతుల భూమిని మింగేసిన బడా భూస్వామి భూదాహంలా మాటిమాటికి భూమి దురాక్రమణకు, అలల హస్తాలతో ఉద్యమిస్తుంది" అంటాడు. ఇది కవి అభివ్యక్తిలోని పరిపక్వతకు ఇదొక ఉదాహరణ. మనసుకు మేధస్సుకు జరిగే సంఘర్షణనే సమాంతర రేఖలు. ఆశలు ఆకాశంలో పయనిస్తామంటే, ఆచరణలు పాతాళంలో పరిగెడుతామంటున్నాయి. మనసు విషాన్ని కక్కుతుంటే, ముఖం ముసిగా నవ్వుతానంటుంది అంటాడు. ఈ కవితలో నూతన ఆర్థిక సరళీకృత విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రకృతి సంపద జాతి సంపదగా కాకుండా బహుళ జాతి కంపెనీ సంపదగా మారి చివరకు పర్యావరణాన్ని దెబ్బతీస్తూ, మనిషి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న సందర్భం ఇది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాలో తన కళ్ళముందే వందలాది గుట్టలు పిండిగా మారుతుంటే తట్టుకోలేని నరసయ్య తన అనుభూతిని అందరి అనుభూతిగా వ్యక్తం చేస్తూ "ఇంకెక్కడి కొండ" అనే కవిత రాశారు. అమ్మ పాలిస్తున్న స్థనంలా కొండ, పల్లెకు కొండంత అండగా నిలిచిన కొండ, పల్లీయుల ప్రాణాలకు సంజీవని కొండ, పైసలు అక్కరలేని పసివాళ్ళ అంగడి కొండ అంటూ చివరికి సంవేదనతో మనిషికి బతుకు నేర్పిన నేరానికి, తానే తెల్లారిపోయిన కొండ అని రాసిన కవిత మనల్ని ద్రవింప చేస్తుంది. అవే కొండల్ని చూసిన సినారె ఒకనాడు "ఈ నల్లని రాళ్లలో ఏ కన్నులు దాగెనో" అంటే బహుశా ఆయన బ్రతికుండి మళ్లీ ఈ కొండల్ని చూస్తే ఈ నల్లని రాళ్లలో ఏ కాసులు దాగెనో అనక తప్పదు. ఒకే వస్తువు నాడు ఎంత భావుకతను నింపిందో అదే వస్తువు నేడు అంత బాధను కలిగిస్తుంది. ఇద్దరూ ఒకే జిల్లాకు చెందినవారు కావడం కొండ సంబంధితంగా కవిత రాయడం కొసమెరుపు. ఇలా ఎన్నో కవితలు పాఠకుల్ని ఆలోచింపజేస్తాయి. అభివ్యక్తిలో భాగంగా కవి అక్కడక్కడ ప్రయోగించిన మూడు ప్లాట్లు ఆరు బ్యాంకర్లు, అక్షర రాక్షసుడా, దినపత్రిక పావురం, తెల్లనాగుల సెలయేళ్లు, వార్ధక్యపు శిథిలాలు, మంచి పదబంధాలు. రుబ్బురోలు, తాజ్ మహల్, మల్లె మొగ్గ మసి బొగ్గ, విచ్చుకున్న నేత్రం వంటి కవితలు భావగర్భితమైనవి. మానవీయ మూల్యాల పరిరక్షణకై కవితాశరసంధానం చేసిన సంగనభట్ల నరసయ్య గారి సామాజిక అనుభూతికి, అభివ్యక్తికి అక్షరరూపం "సమాంతర రేఖలు".

> అక్కడక్కడ ప్రయోగించిన మూడు ప్లాట్లు ఆరు బ్యాంకర్లు, అక్షర రాక్షసుడా, దినపత్రిక పావురం, తెల్లనాగుల సెలయేళ్లు, వార్ధక్యపు శిథిలాలు, మంచి పదబంధాలు. రుబ్బురోలు, తాజ్ మహల్, మల్లె మొగ్గ మసి బొగ్గ, విచ్చుకున్న నేత్రం వంటి కవితలు భావగర్భితమైనవి. మానవీయ మూల్యాల పరిరక్షణకై కవితాశరసంధానం చేసిన సంగనభట్ల నరసయ్య గారి సామాజిక అనుభూతికి, అభివ్యక్తికి అక్షరరూపం "సమాంతర రేఖలు".

డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
మొబైల్: 9989148305

# రూపాయి పతనంపై మోడీజీ మాట్లాడాలి

*భారతదేశం ఆర్థిక పరిస్థితి గత పది ఏండ్లలో ఎన్నడూ బాగుపడింది లేదు. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ అప్పులు పెరిగాయి. ఎక్స్పోర్ట్ తగ్గింది. అదాని, అంబానీ లాంటి వారికి రాయితీలు పెరిగాయి. మన దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం మాత్రం డాలర్ విలువ పెరిగింది కాని మన రూపాయి విలువ తగ్గలేదు అంటారు.ఇవి ఏమి లెక్కలో అంతు చిక్కని విషయం గా ఆర్థిక నిపుణులు అంటున్నారు.రూపాయి విలువ పతనం మీద అమె కామెంట్స్ అలా ఉంటాయి. 2013 లో గుజరాత్ సీఎం గా మన ప్రస్తుత పీఎం నరేంద్ర మోడీ ఉన్నపుడు, మాజీ పీఎం మన్మోహన్ సింగ్ హయాంలో డాలర్ తో మన రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పుడు మోడీ భారీ విమర్శలు చేశారు.*





**అప్పుడు దేశం ప్రతిష్ట, ఇప్పుడు?**

ఇది దేశం ప్రతిష్టకు సంబందించిన విషయం అంటూ, నానా హంగామా చేశారు. ఇప్పుడు ఒకేసారి మోడీ హయాంలో రూపాయి విలువ 16పైసలకు క్షీణించి తొలిసారి చరిత్రలో 86.04 కు చేరుకున్నది. ఇది కొద్ది రోజుల్లో 90 కి చేరుకునే పరిస్థితి ఉంది, అంటున్నారు. ఈ ప్రభావం దిగుమతుల మీద పడే అవకాశం లేకపోలేదు. ఈ పరిస్థితి మీద కూడ మన ఆర్థిక మంత్రి నిజం మాట్లాడే పరిస్థితుల్లో లేరు. అబద్దాలే, అబద్దాలు, చీటికీ, మాటికి అబద్దాలు తప్ప నిజం మాట్లాడే పరిస్థితి లేదు. దేశం మీద అప్పుల భారం, వడ్డీ భారం పెరుగుతున్నది. గత 50 ఏండ్లలో లేనంతగా పిఎంఓ ఖర్చు పెరిగింది. ఇప్పటికే ఈ సంవత్సరం ఆర్థిక విధానాలు ఆందోళనకరంగా ఉండే పరిస్థితి ఉందని ఐఎంఎఫ్ ఎండి అంచనా వేస్తున్నారు.

**ట్రంప్ నిర్ణయం మీదే ఆధారం**

అమెరికా తీసుకోబోయే నిర్ణయాలపై చాలా విషయాలు ఉంటాయి. అమెరికా అధ్యక్షుడుగా ఎంపిక అయిన ట్రంప్ ప్రమాణం అనంతరం, అంటే ఈ నెల 20 అనంతరం అసలు విషయం తెలుస్తుంది. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఆయన దిక్కే చూస్తున్నది. దాదాపు మనదేశానికి చెందిన 10 లక్షల మంది, తాజాగా అక్కడ పౌరసత్వం కోసం దరకాస్తు చేసుకుని ఎదురు చూస్తున్నారు. ఇందులో అక్రమంగా ఇతర దారులలో వెళ్లిన వారు ఉన్నారు. మనదేశం లో ఉపాధి లేక విదేశాలకు వెళుతున్న వారు బోలెడు మంది ఉన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పది ఏండ్ల కింద అధికారం లోకి వచ్చిన బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ తన హామీని నిలబెట్టుకోలేదు. కులం, మతం, హిందూ, ముస్లిం, మందిర్, మస్జీద్ రాజకీయాలు తప్ప మనుషులు బాగుపడే, ఇంత కష్టపడి సంపాదించుకునే మార్గంను మన మోడీ చూపలేదు. భవిష్యత్తులో చూపుతారు అనే నమ్మకం లేదు.




**వేల కోట్ల నుంచి లక్షల కోట్లు**

వేల కోట్లు మాత్రమే ఉన్న గౌతమ్ అదాని లాంటి కార్పొరేట్ లకు మద్దతునిచ్చి, వారి ఆస్తులను లక్షల కోట్లు పెంచడం మినహా చేసింది ఏమి లేదు. కొత్తగా ప్రభుత్వ రంగ పరిశ్రమలు రాలేదు. ఉన్నవాటిని అమ్మి వేసే, లీజుకు ఇచ్చే ప్రక్రియ మొదలు పెట్టి కోట్లమంది ఉపాదికి ఎసరు పెట్టారు. హక్కుల కోసం ప్రశ్నించే వారి ని జైల్లో పెడుతున్నారు. టాక్స్ లు, జీఎస్టీ లు పెరిగాయి. మొత్తం కార్పొరేట్ లకు లాభం చేసే పనులు మినహా పేదోడికి ఉపయోగకరం అయిన ఒక్క పని చేయలేదు. పార్లమెంట్ లో, బయట విపక్షాలు గట్టిగా నోరు తెరిచి తప్పును ఎత్తి చూపే పరిస్థితి లేదు. చెప్పేది ఒకటి, చేసేది మరోటి అనే పరిస్థితి ప్రస్తుతం పాలకుల ఆచరణ కనిపిస్తున్నది.

జనంసాక్షి

గతంలో తన పుట్టుక బయలాజికల్ కాదని కాదని చెప్పుకున్న పీఎం మోడీ ఇటీవల ఒక ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో తాను మనిషినే అని, తనతో కూడ తప్పులు జరుగవచ్చు అని పేర్కొనడం విశేషం!దేశంలో రాజకీయాలు ఇలా ఉంటే, దేశం ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతున్నది. నిరుద్యోగుల ఆందోళనలు, పేపర్ లీకులకు అయితే లెక్కే లేదు. పార్లమెంట్ లో గత ఏడాది పీఎం మోడీ స్వయంగా ప్రకటించిన 10 లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందో? ఆ ఖాళీల భర్తీ ఎప్పుడో పీఎం చెప్పాలి. తాజాగా రూపాయి పతనం మీద పీఎం మోడీజీ మాట్లాడాలి. దేశంకు సమాధానం ఇవ్వాలి! 2013మాట్లాడింది, ఇప్పుడు మాట్లాడాలి. రూపాయి పతనం అప్పుడు దేశ ప్రతిష్ట అయితే, ఇప్పుడు దేశ ప్రతిష్ట కాదా..?



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# నాయుడా.. నాయుడా.. భక్తుల ప్రాణాలెలా పోయే దేవుడా

పాలనలో నాయుడు.. కొండమీదో నాయుడు.. నాయుడు ద్వయం కొలువై ఉండగా అరడజను మంది అమాయక భక్తుల ప్రాణాలెలా పోయే దేవుడా! శ్రీవారి సగటు ఆశ్రితులంటే భయ, భక్తులు అటుంచి సాటి మనుషులు అనే కనీస స్పృహే కరువాయే కదా. ఎంతటి బాధాకరం. ఇంకెంతటి విషాదమయం. తిలా పాపం తలా పిడికెడులా ఆయా శాఖలు, విభాగాల బాధ్యుల ఉదాశీనతకు ఆరుగురు అమాయక తీర్థయాత్రికుల ప్రాణాలు నైవేద్యమవడం హృదయాలను మెలిపెడుతున్నది. కాలం పోయేకొద్దీ పెద్దలు తమ దైనందిన వ్యాపకాలు, పనుల్లో పడిపోతారు. తిరుమలేశుని దర్శన భాగ్యానికి వెళ్లి, తొక్కిసలాటలో తిరిగిరాని లోకాలకు తరలిపోయిన వారి ఇళ్ళూ, వాకిళ్ళూ మాత్రం ఎపుడూ చినబోయే ఉంటాయి. సంక్రాంతి ముంగిట సంతోషాలకు బదులు కన్నీటి సంద్రంలో మునిగిపోయాయి.




ముఖ్యమంత్రిగా జగన్ జూనియరే అయినా ఏ ఒక్క వైకుంఠ ద్వార దర్శనం సందర్భంలో ఏ లోటూ లేకుండా పాలన చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత సీనియర్ అయిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా మామూలు లోటు కాదు, ఏకంగా భక్తుల ఊపిరే పోయేంతటి లోటు సంభవించింది. ఇప్పుడు జగనే ముఖ్యమంత్రిగా ఉంటే ఎన్ని నీలాపనిందలు వేసేవారో. ఎన్నెన్ని కట్టుకథలు అల్లేవారో. కేంద్రంలో, రాష్ట్రంలో పాలనలో ఉన్నది వారే కాబట్టి ఊహాజనిత బద్నాంల నుంచి ఒకరకంగా జగన్ బతికిపోయారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఉండి ఉంటే మతం మొదలు వ్యక్తిత్వ హననం దాకా ఏదీ వదలకపోయేవారు. తాడేపల్లి కొంపలో క్యాబ్ ఆటలో మునిగి తేలుతూ అమాయక భక్త జనావళికి తిరుపతిలో తీరని ద్రోహం చేశారని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టేవారు. హిందూ సమాజం ఎదుట దోషిగా నిలబెట్టేందుకు నింగీ నేలా ఏకం చేసేవారు. జగన్ పాలన చేసినంత కాలం మతం, సంప్రదాయాలు, వ్యాపకాల పరంగా అపోహలు అల్లి తన వ్యక్తిత్వంపై మోపిన నిందలకు నోటి మాటే తప్ప ఏ రుజువులూ సమాజానికి చూపించలేకపోయారు. కానీ విశాఖ తీరాన లోకం చూస్తుండగా మోడీ, బాబు, పవన్ ఒకరినొకరు ఆకాశానికి ఎత్తుకున్నారు. హిందువులకు బ్రాండ్ అంబాసిడర్ గా చెప్పుకొనే బీజేపీ, ప్రశ్నించే పార్టీగా ప్రకటించుకునే జనసేన, అడ్మినిస్ట్రేషన్ కు



అల్టిమేట్‌గా స్వోత్కర్షల టీడీపీ పొత్తుల ప్రభుత్వం కాబట్టి ఆ త్రయం పరస్పరం బాగా గౌరవించుకున్నారు. తిరుపతిలో భక్తుల రక్షణ విస్మరించి.. ఆంధ్రప్రదేశ్ లోని సగమో ఎంతో కానీ పెద్ద ఎత్తున తమ రక్షణకు మళ్ళించుకున్న బందోబస్తు మధ్య ఒకరికి మించి ఒకరు పులకించిపోయారు. ఇవన్నీ బహిరంగ రుజువులు. తిరుపతిలో సాధారణ, సగటు, కల్లాకపటం ఎరుగని స్వచ్ఛమైన అరడజను మంది హిందూ భక్తులు తొక్కిసలాట, తోపులాటలో విగత జీవులయ్యారు. పదుల సంఖ్యలో (43) అస్వస్థులయ్యారు.

ఒకే రోజున ఒక పూట అటూ ఇటుగా విశాఖ తీరాన ఆ విధంగా ఆ ముగ్గురు పెద్దలు తరించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం కోసం పరితపించిన సామాన్య భక్తులు పెను ఆపదలో పడ్డారు. సాగరం ఒడ్డున ఆ ముగ్గురు సోకులకు పోగా, తిరుమలేశుని దర్శన భాగ్యానికై ప్రభుత్వాన్ని, టీటీడీ వ్యవస్థను నమ్ముకున్న అసలు సిసలైన ఏడుకొండలవాడి సదరు ఆశ్రితులకు సంక్రాంతి ముంగిట ఏడుపే మిగిలింది. తిలా పాపం తలా పిడికెడుగా తమ నిర్లక్ష్యానికి శ్రీవారి నిఖార్సయిన భక్తులనే నైవేద్యం చేసేశారు. హిందూయిజానికి తామే సారథులమనే బీజేపీ, పాలనా సామర్థ్యంలో తమకు సాటి ఇంకెవరూ లేరు, ఉండరనే టీడీపీ, చిట్ట చివరి పౌరుల కోసం పాటుపడతాం, ప్రశ్నిస్తామనే జనసేనే కదా ఇప్పుడు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది. మరి వీరంతా కూటమి పాలకులై ఉండగా భక్తుల ప్రాణాలే పోవడమా? సూక్ష్మ దృష్టి/బుద్ధి లోపించిన ఈ మానవ తప్పిదానికి ఏ కోశానా సమర్థన ఉండదు గాక ఉండదు. బాధ్యత గల ఓ న్యూస్ టెలివిజన్ ఛానెల్ నిర్వాహకుడైన బీఆర్ నాయుడు ఏమాత్రం నైతికత ఉన్నా..తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాల్సింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడైనా తప్పించాల్సింది. సగటు భక్తులు ఆ దేవదేవుడిని కనులారా చూసి ఆత్మానందం చెందేలా మార్పులు చేస్తామని ఏవేవో కబుర్లు నమ్మబలికారు.

పూల గుత్తులు, శాలువాలతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రముఖులను కలుసుకొని ఏదో సాధిస్తున్నట్టు సమాజానికి సంకేతం ఇచ్చారు. తీరా కొన్ని రోజుల్లోనే వారి డొల్లతనం ఉబికింది. అదీ ఏకంగా ఆరుగురు అమాయక భక్తుల ప్రాణాలనే హరించేంత ఉదాశీనత, అనాలోచితాల వైపరీత్యంగా నమోదైంది. టీటీడీ చైర్మన్ నాయుడు గారితో బొకేలు, సత్కారాలు ఇచ్చిపుచ్చుకున్న రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ పెద్దలు, ఆయా రంగాల వారికి ఈసరికే నోరు రావాల్సింది. సాధారణ భక్తుల పట్ల వారికి గౌరవం ఉంటే రాజీనామా చేయాల్సిందిగా చైర్మన్ ను డిమాండ్ చేయాల్సింది. ధర్మకర్తల మండలి బాధ్యతలను ఆయన విరమించుకునేలా ఆ పెద్దలంతా ఒత్తిడి చేయాలి. తద్వారా ధర్మంగా మెదలాలి. ఆ విధంగా చేస్తే మున్ముందు ఏ ఒక్క సామాన్య భక్తులకూ హాని జరుగకుండా ఒళ్ళు దగ్గర పెట్టుకొనే గుణపాఠం కాగలదు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూస్తామని, మరో అనర్థం సంభవించేదాకా రొటీన్ వాగ్దానాలకే పరిమితమైతే ఆ దేవదేవుడు క్షమించడు. నిజానికి ప్రాథమిక అంచనాల మేరకు ఇప్పటికే బాధ్యులపై క్రిమినల్ చర్యలకు ఉపక్రమించాల్సింది. అది ఉద్యోగులు/అధికారుల పరంగానైనా, రాజకీయ నియామకాల పరంగానైనా జరిగి ఉండాల్సింది. దినం గడిచే కొద్దీ చంద్రబాబు నాయుడు సహా పాలకులు ఎవరి పనిలో వారు నిమగ్నమవుతారు కావచ్చు. కానీ తిరుమలేశుని భక్తులకు ఆపద వాటిల్లడంపై సమగ్ర, సమూల చర్యలు స్థాయీ భేదాలతో నిమిత్తం లేకుండా నిష్పక్షపాతంగా, నిర్మొహమాటంగా కడవరకూ ఉండేదాకా ఆ దృష్టాంతం పచ్చిగానే ఉంటుంది.



ఇల్లెందుల దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్, 9440850384

# దిగజారుతున్న రాజకీయ విలువలు ప్రజలకు మేలు చేస్తాయా!

నైతికత లేని జీవితం పనికిరానిది అర్థరహితమైనది. జీవితంలోని ప్రతి రంగంలో అది వ్యాపారమైనా, చదువులైనా, వృత్తి అయినా, రాజకీయమైనా ముఖ్యమైన పాత్రను కలిగి ఉంటుంది. రాజకీయాలలో దిగజారుతున్న నైతిక విలువలు ఈ ప్రపంచానికి, ఈ సమాజానికి ఎటువంటి మెసేజ్‌ని అందిస్తాయో గమనించాలి. సామాన్య మానవుల పట్ల ఎలాంటి అవగాహన, ఆలోచన లేని రాజకీయ నైతిక విలువలు దిగజారుడు రాజకీయానికి దారితీస్తుంది. ఎందుకు నిదర్శనం 2014 నుండి 2023 వరకు జరిగిన రాజకీయ విలువలు నైతికత స్పష్టంగా కనబడుతుంది. రాజకీయం అంటే ఎత్తులకు పై వ్యక్తులు వేయడం సమంజసమేకానీ, పూర్తిగా దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం సమంజసం కాదు. 2024 డిసెంబర్ 7వ తేదీన అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం, వర్సెస్ భారత రాష్ట్ర సమితి రాజకీయ పార్టీల మధ్య కొనసాగుతున్న రాజకీయ వ్యవస్థ సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరిస్తున్నారు. చట్టసభల్లో కానీ, బయట బహిరంగ సభల్లో కానీ, అధికారిక సమావేశాల్లో కానీ ఏ సమావేశం అయితే నాకేంటి అన్న ధోరణిలో నేడు రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానం ప్రజలు వారిని చూసి అసహ్యించుకునే పరిస్థితులు దాపరించాయి. ప్రతిపక్షం అధికార పక్షము అనే విధానం ఉన్నప్పటికీ ఉందాతనంగా రాజకీయాలు ఉండేది. సమర్థవంతమైన ప్రతిపక్ష వ్యక్తి అయినప్పటికీ అధికారపక్షం అతనికి అధికారాన్ని కట్టబెట్టి దేశ భవిష్యత్తును, దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగ వ్యవహరించాలని అధికారపక్షం ప్రతిపక్ష సభ్యులకు సూచించేది. పీవీ నరసింహారావు అధికారంలో ఉన్నప్పుడు ఐక్యరాజ్యసమితిలో భారతదేశం గురించి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు ఇందుకు సమర్థవంతమైన నాయకుడు ఎవరని ఆలోచిస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వాజ్పేయి ఇందుకు సమర్థం అని భావించిన పీవీ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో మాట్లాడడానికి వాజ్పేయి భారతదేశం తరఫున పాల్గొన్నారు. ఇది రాజకీయ ఉందాతనం. కానీ నేడు బహిరంగంగానే ఒకరిపై ఒకరు గల్లలు పట్టుకోవడం, ఒకరిపై ఒకరు చెంప పగులు కొట్టుకోవడం ఇది రాజకీయ వ్యవస్థ. ఎవరు ఎక్కువ తిడితే వారు గొప్ప రాజకీయ నాయకులు అనుకుంటున్నారు. కానీ ఇది తన రాజకీయ భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా మారుతుందన్న విషయాన్ని గమనించడం లేదు. సామాన్య మానవులు అంత అమాయకులు కాదు ప్రతి రాజకీయ వ్యవస్థను, ప్రతి రాజకీయ నాయకుడిని, వ్యక్తిగతంగా గమనించడం జరుగుతుంది. అవసరం వచ్చినప్పుడు కర్రు కాల్చివాత పెట్టక తప్పదు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఉందాతనంగా వ్యవహరించాలి. అధికారంలో ప్రతిపక్షంలో ఉన్నామని విర్ర వీగితే తన రాజకీయ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదం పొంచి ఉంది. తస్మాత్ జాగ్రత్త అంటున్నారు సామాన్య ప్రజలు. రాజకీయ నైతికత ఇతర లక్షణాలతో పాటు, రాజా రామ, రాజు హరిశ్చంద్ర దన్వీర్ కర్ణ్ వారి నైతికతకు కూడా ప్రసిద్ధి చెందారు. మనం ఆధునిక ప్రపంచం గురించి మాట్లాడినట్లయితే, స్వామి వివేకానందుడు, చంద్రశేఖర్ ఆజాద్, బాపు , మరెందరో వారి నైతికతకు ప్రసిద్ధి చెందారు. గొప్ప కష్టాల్లో కూడా వీరంతా తమ నీతిని విస్మరించలేదు. నీతి అనేది జీవిత విలువలతో వ్యవహరించే నియమాలు. ఇది మనిషి ప్రవర్తనను ప్రభావితం చేసే సూత్రాలపై




దృష్టి పెడుతుంది, తద్వారా ఇది ఒప్పు, తప్పుల ప్రమాణాన్ని నిర్ణయించడం. ఈ ఒప్పు లేదా తప్పు నిర్ణయం మన బాధ్యతలను నిజాయితీగా లేదా నిర్లక్ష్యంగా నిర్వహించడానికి దారి తీస్తుంది. దురదృష్టవశాత్తూ అది ఇప్పుడు జీవితంలోని అన్ని రంగాల నుండి తప్పిపోయింది. రాజకీయ నాయకులు ఇప్పుడు పూర్తిగా అనైతికంగా ఉన్నారు, అయినప్పటికీ వారు నేరపూరిత కార్యకలాపాలలో వారి ప్రమేయం చాలా మంచి నైతిక నియమావళిని కలిగి ఉన్నారు ప్రవర్తన, అర్థంలేని సంభాషణలు ఈ పేపర్‌లో రాజకీయ నాయకులకు నైతికత, నైతిక నియమాలు, నైతికత ఎలా కనుమరుగవు తున్నాయో ఈ పేపర్‌లో వివరించడానికి ప్రయత్నించారు రాజకీయ నాయకుల జీవితాల నుంచే కాకుండా సామాన్యుల జీవితాల నుంచి కూడా ఈ సమస్యకు పరిష్కారాలు సూచించబడ్డాయి.

జనంసాక్షి

పొలిటికల్ ఎథిక్స్ (రాజకీయ నైతికత లేదా ప్రజా నీతి అని కూడా పిలుస్తారు) అనేది రాజకీయ చర్య, రాజకీయ ఏజెంట్ల గురించి నైతిక తీర్పులు ఇచ్చే అభ్యాసం. ఇది రెండు రంగాలను కవర్ చేస్తుంది : ప్రక్రియ నీతి (లేదా కార్యాలయ నీతి), ఇది ప్రభుత్వ అధికారులు, వారి పద్ధతులను కవర్ చేస్తుంది, తీర్పులకు సంబంధించిన నీతి విధానాలు (లేదా నీతి పబ్లిక్ పాలసీ). పరిసర విధానాలు చట్టాలు. రాజకీయ నైతికత ప్రధాన విలువలు అంచనాలు చారిత్రాత్మకంగా న్యాయ సూత్రాల నుండి ఉద్భవించాయి. ఏది ఏమయినప్పటికీ, న్యాయం యొక్క రాజకీయ భావన అంతిమంగా వ్యక్తి అనుసరించాల్సిన విలువలపై కాకుండా వ్యక్తి యొక్క ఉమ్మడి మేలుపై ఆధారపడి ఉంటుంది అనే సిద్ధాంతాన్ని జాన్ రాల్స్ సమర్థించారు. రాజకీయ సమస్యల గురించి నైతిక తీర్పులు చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, ప్రజలు నైతికత వారి స్వంత గ్రహించిన నిర్వచనాన్ని ప్రభావితం చేస్తారు. నైతికత అనే భావన అనేక నైతిక పునాదుల నుండి ఉద్భవించింది . నైతికత, ఈ పునాదుల లెన్స్ ద్వారా చూసింది, రాజకీయ చర్యలు , ఏజెంట్ల గురించి ప్రజల తీర్పులను రూపొంది స్తుంది. వ్యక్తిగత నైతికత కూడా ప్రజా నైతికతకు కారణమవుతుంది. యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్న ప్రజాస్వామ్య రిపబ్లిక్ కార ణంగా, ప్రజా నైతికత తరచుగా 'ఫార్మల్'గా సూచించబడుతుంది.

(మిగతా భాగం రేపటి సంచికలో..)

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# రాజకీయాలలో ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం పెరగాలి

- ఎంఎల్ఏ డాక్టర్ రాజేష్ రెడ్డి
- సేవాగుణం ఆర్యవైశ్యులకే సాధ్యం
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత
- అంగరంగ వైభవంగా వాసవి క్లబ్ ప్రమాణస్వీకారం



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** సంపాదించిన వాటిలో పేదలకు సేవా కార్యక్రమాల ద్వారా ఖర్చు చేసే గుణం ఆర్యవైశ్యులకే అధికంగా ఉందని క్షేత్రస్థాయిలో వారు చేసే వ్యాపారాలకు రాజకీయ నాయకులు సహాయ సహకారాలు అందించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కోరారు. జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో వాసవి క్లబ్ 23వ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మరియు సినీ యాక్టర్ మా అసోసియేషన్ సభ్యులు సిల్వర్ కేజీఎఫ్ పసునూరి శ్రీనివాసులు తో పాటు పలువురు క్లబ్ జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వాసవి క్ల బ్ మరియు వనితా క్లబ్ నూతన అధ్యక్షులుగా అర్థం లలిత, సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శులు గుంత లక్ష్మీ శేఖర్ కోశాధికారులు మిడిదొడ్డి నాగచంద్రిక దయానంద్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పలువురు రీజియన్ చైర్మన్లు ఉపాధ్యక్షులుగా మల్లిపెద్ది రమేష్, కంచర్ల శ్యాంసుందర్, పాలాది యాదయ్య, విజయభాస్కర్, సంబు శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దర్శి రాజయ్య, మహంకాళి ప్రకాష్, మలిపెద్ది చంద్రశేఖర్, ఆగిరి వెంకటేష్,పి.ఆర్వోలుగా హకీం కిషోర్, ఆకారపు రామ్మోహన్, సహాయ కార్యదర్శిగా రాజ్ కుమార్, మోహన్, మహేష్ చంద్రశేఖర్, ప్రవీణ్, విరాట్, రాము, ఉజ్వల్, చందు, రాఘవేందర్, విజయ్, పాండు, బాదం పరమేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథులతో పాటు వి.108 ఏ గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ మల్టిపుల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ లు క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు రాబోయే రోజుల్లో నూతనంగా చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వ్యాపారంలో రాణించేందుకు ఎంతో శ్రమను పడుతూ సంపాదించిన వాటిలో ఎంతో కొంత పేదలకు సహాయం చేసే గుణం ఆర్యవైశ్యులకే ఉందని అన్నారు. ఆర్య వైశ్యులు రాజకీయ రంగాల్లో కూడా రాణించాలని నియోజకవర్గంలో నాలుగు డైరెక్టర్ పోస్టులే కాదు రాబోయే రోజుల్లో మున్సిపల్ చైర్మన్‌గా కూడా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. కల్వ సుజాత మాట్లాడుతూ రాజకీయ నాయకులు చిరు వ్యాపారులకు అండగా నిలవాలని నేడు వ్యాపార కులంలోకి అన్ని వర్గాలు ప్రవేశించడం ద్వారా అనేకమంది ఆర్య వైశ్యులు జీవనోపాధిని కోల్పోయారని గుర్తు చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా మారిన ఆర్యవైశ్యులు అంతర్జాతీయ స్థాయిలో కూడా సేవలు అందించేందుకు వాసవి క్లబ్‌ను ఏర్పాటు చేసి విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలలోకి కూడా ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం పెరగాలని, రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న సందర్భంలో కూడా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మంత్రి రోశయ్య 16 సార్లు బడ్జెట్ను ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు పదవులు అందిస్తే ఆ పదవులకు వన్నె తేవడంతో పాటు సొంత ఆస్తులను కూడా వెచ్చించి సేవలు అందిస్తారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ధైర్యంతో ముందుకు సాగితే అన్ని విజయాలే సాధించవచ్చని అన్నారు. తాము ఆర్యవైశ్యులకు అనేక సందర్భాలలో అండగా నిల్చామని భవిష్యత్తులో కూడా వ్యాపారాలలో ఎవరు కూడా భయపడవలసిన అవసరం లేదని సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఎప్పుడూ తనని కలిసిన వాసవి క్లబ్ పూర్తి స్థాయిలో సహా సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ కార్యదర్శి కోదండరాములు, కండే కృష్ణ, వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, రీజియన్ చైర్మన్ చిగుళ్లపల్లి రమణ కుమార్, జోన్ చైర్మన్ కొండూరు లక్ష్మణ్, క్యాబినెట్ సహాయ కార్యదర్శులు డివి నారాయణ, బాదం నరేందర్, బాదం శివకుమార్, డిస్టిక్ ఇంచార్జ్ దొంతు శంకర్, జిల్లా కోఆర్డినేటర్ గంధం ప్రసాద్, డివిజన్ సెక్రెటరీ చిగుళ్లపల్లి జ్యోతి, వాసవి క్లబ్ ప్రోగ్రాం ఇన్చార్జి మరియు చార్టెడ్ ప్రెసిడెంట్ వాస రమేష్ బాబు, జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా ఇన్చార్జ్ వాస రాఘవేందర్, బొడ్డు వెంకటరమణ తోపాటు మిడిదొడ్డి శ్రీదేవి, వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు కందికొండ గీత, బాలాజీ, సాయిబాబా, బాదం శీను, కండే సాయి శంకర్ తో పాటు కౌన్సిలర్లు బాదం సునీత, కొండూరు లలిత, వాసవి క్లబ్ వనితా క్లబ్ ఉపాధ్యక్ష సహాయ కార్యదర్శి కోశాధికారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

- ఆర్థిక ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలి
- ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్



**వనపర్తి, జనవరి 12 (జనంసాక్షి) :** మూడు దశాబ్దాలకు పైగా ప్రజలకు సేవలందించి రిటైర్డ్ అయిన అన్ని శాఖల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఆల్ మైనార్టీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. వృద్ధాప్యం మీద పడి ఉద్యోగ బాధ్యతలను నిర్వహించలేరని రిటైర్ చేసిన ప్రభుత్వం, వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన డబ్బులు ఏక మొత్తంలో వస్తే తమ పిల్లల పెళ్ళిళ్ళకు, ఇండ్లు కట్టుకోవడానికి, అనారోగ్యాల పాలయినప్పుడు వైద్య చికిత్సల కోసం తెచ్చుకున్న అప్పులను కట్టుకోవచ్చని విశ్రాంత ఉద్యోగులు భావిస్తారని వెల్లడించారు .కాని సంవత్సరాల తరబడి ఆర్థిక ప్రయోజనాలు రాకపోవడం వలన అప్పులు ఇచ్చిన వారు ఇండ్ల వద్దకు వచ్చి నిలదీస్తున్నారని, దాంతో సమాజంలో అవమానాలను ఎదుర్కొనే దుర్భర పరిస్థితులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ఏప్రిల్ తర్వాతనే చెల్లిస్తము అని చెప్పడం మాని వేయాలని, ఇప్పటికే జిల్లా నుంచి బకాయిలు చెల్లించాలని కొరుతు చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు హై కోర్ట్ ను ఆశ్రయించి అనుకూల ఉత్తర్వులు పొందారని గుర్తు చేశారు.ఒక రిటైర్డ్ పోలీస్ అధికారి అయితే ఆత్మహత్య కు పాల్పడుతానని ఏకంగా వీడియో పోస్ట్ చేశాడని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య తీవ్రతను గుర్తించాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్, జనవరి 12 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ టౌన్ పార్టీ అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల విజయ దుందుభి మోగించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సమావేశంలో నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, రాజప్ప గౌడ, ఆనంద్ గౌడ్, గణేష్ కుమార్, చెన్నయ్య సాగర్, విఘ్నేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్, ఆనంద్, రహమతుల్లా, నల్గొండ శీను, రవికుమార్ పాల్గొన్నారు.

## క్రీడలతో శారీక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం

- డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** యువకులు క్రీడలు ఆడటం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకపరంగా దృఢంగా ఉన్నప్పుడు పోలీసు, ఆర్మీ లాంటి ఉద్యోగాలు సాధించవచ్చు అని డీఎస్పీ ఎన్. లింగయ్య తెలిపారు. స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆదివారం అభంగాపూర్ గ్రామంలో గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ శివ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని డిఎస్పి ,సిఐ కొద్దిసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరినీ ఉల్లాసపరిచారు.ఈ సంద ర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వివేకానందుని బోధనలు యువతకు స్ఫూర్తి దాయక మన్నారు.ప్రపంచం గర్వం చదగ్గ వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. సమాజాభివృద్ధి కోసం రామకృష్ణ మఠం స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువత క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని యువకులు, విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడలపై మక్కువ చూపాలని తెలిపా రు. ఆటలో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు బాధపడకుండా మళ్ళీ ప్రయత్నించి గెలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నరసింహులు, మాజీ సర్పంచ్ విక్రమ్ వర్ష, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు బాగవంత్, లక్ష్మి కాంత్, రాములు,రమేష్, చెనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లెయ్యరు..


- తెలంగాణ బిజెపి బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి, జనవరి 12 (జనంసాక్షి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. పట్టణ బిజెపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్‌లను మాజీ జాతీయ బిసి కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూరేడ్ల శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుడ్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజానికి యువత మార్గదర్శకులవ్వాలి

- వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి
- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి అన్నారు. స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని సూచించారు. ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతిని మనందరికీ పండగ దినోత్సవమని అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమన గుంట పల్లి,పామి రెడ్డి పల్లిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్,టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, బి కృష్ణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠకుల మదిలో 'జనంసాక్షి'

- నారాయణఖేడ్‌లో జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ
- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



**నాగల్గిద్ద, జనవరి 12 (జనంసాక్షి) :** నారాయణఖేడ్ లోని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ నివాసంలో ఆదివారం ఎంపీ చేతుల మీదుగా జనం సాక్షి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అనతి కాలంలోనే జనంసాక్షి దినపత్రిక పాఠకుల మన్ననలు పొంది దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాగే ప్రజలకు ఉపయోగపడే కథనాలు రాయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,యూత్ కాంగ్రెస్ నాయకులు శివ కుమార్, శంకరంపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ గౌడ్, నాగరాజు, లింగనాయకపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే..

- డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**నాగల్గిద్ద, జనవరి 12 (జనంసాక్షి) :** క్రీడల్లో గెలుపోటములు సహజమేనని ఓడినవారు నిరాశ పడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని డిసిసి ప్రధాన కార్యదర్శి పట్టణ చంద్రశేఖర్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. ఆదివారం నాగల్ గిద్ద మండల కరస్ గుత్తి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పిఎస్ఆర్ టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో పీకేఆర్ క్రికెట్ టోర్నమెంట్ డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిసిఆర్ యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు గెలుపు కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండెరావ్ పాటిల్,అనిల్ పాటిల్,పిఎసియస్ చైర్మన్ శ్రీకాంత్,వైస్ చైర్మెన్ అంజి రెడ్డి,మాజీ ఎంపీటీసీ పండరి నాథ్ రావ్,నారాయణ్ జాదవ్,శ్రీకాంత్ స్వామి.యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.సచిన్ పాటిల్ శివరాజ్,ఆకాష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

- వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి
- పిహెచ్‌సిలలో మందులు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్, పీహెచ్సీ, జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పిహెచ్‌సిల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశలతో ఓపి, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిహెచ్‌సి వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్య శాఖకు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు.

అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాలలో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్ బి ఎస్ కే టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు .ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని దీని మీద వైద్య శాఖ అధికారులు ద్రుష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్, పిహెచ్‌సిలా వారీగా వైద్య సేవలు మెరుగుపడాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఆర్థికసాయం చేసిన సోషల్ రెస్పాన్సిబిలిటీ



**గద్వాల నడిగడ్డ, జనవరి 12 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పాలవాయి గ్రామం చెందిన కురువ దేవన్న కుటుంబ సభ్యులు తీవ్ర అనారోగ్యతో బాధపడుతున్నరని గ్రహించి వారికి 45 వేల రూపాయల నగదు, 5 వేల రూపాయల సరుకులను సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆదివారం సహాయం చేసినట్లు వారు తెలిపారు. కురువ దేవన్నకి తోడు అతనికి 5 గురు పిల్లలు వారిలో ఒక అమ్మాయి అనారోగ్యంతో చనిపోవడం, అలాగే అబ్బాయి కూడా కొంత కాలం క్రితం పొలంలో కూలి పని చేస్తూ చనిపోవడం,మిగిలిన ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి కూడా శారీరకంగా వికలాంగుడు, కుటుంబ పెద్ద అయిన దేశన్న కూడా అనారోగ్యం తో ఇంటికే పరిమితం కావడం తో కుటుంబ పోషణ, హాస్పిటల్ ఖర్చులకు తీవ్ర ఇబ్బంది ఉందని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం కి తెలియజేయగా టీమ్ వారి గ్రామంనకు వెళ్లి వారిని పరామర్శించి వారికి టీమ్ నుండి 45,000/- రూపాయలు నగదు, 5000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు సంజీవ్,మురళి, రామన్న, చందు, షకీల్, ఉదయ్, కృష్ణ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాం



**సిద్దిపేట, జనవరి 12 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ లో ఈతకు వెళ్లి ఐదుగురు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. ఆదివారం నాడు సంఘటన స్థలాన్ని మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంత రావు స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలసి పర్యటించి అక్కడి పోలీసులతో, స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వి.హెచ్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి కొండపోచమ్మ సాగర్ వద్ద 5 గజ ఈత గాళ్ళను ఏర్పాటు చేయాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. చనిపోయిన యువకులు యుక్త వయస్సు వారు బి.టెక్, పాలిటెక్నిక్ విద్యార్థులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్య మంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని వి.హెచ్ తెలిపారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..!



**హుస్నాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆదివారం హుస్నాబాద్ ఏఎస్ఐ మల్లేశం, సుధాకర్ సిబ్బందితో కలిసి హుస్నాబాద్ పట్టణంలో వాహనదారులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు.

# ప్రజల ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకోరా..?

● నిలిచిపోయిన పనుల

**ప్రారంభానికి మోక్షమెప్పుడు..?**



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడుతుంటే చోద్యం చూస్తున్నారా అని నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ, మెదక్ బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజ విజయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. నిజాంపేట్ మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కాగా ఆదివారం రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకొగా, పంజ విజయ్ కుమార్ దీక్షలో పాల్గొని భారతీయ జనతా పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాంపేట్ మండల కేంద్రానికి వచ్చే గ్రామాలైన నస్కల్, రాంపూర్, నందగోకూల్, నగరంతండా గ్రామాల రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం హాయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర చేయడంతో రూ. 24 కోట్లను రోడ్డు మరమ్మతుల కోసం కేటాయించిన విషయం ఆయన గుర్తు చేశారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రకాల పన్నులు విధించి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డు పడేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్, అర్ అండ్ బి ఈఈ దృష్టికి సైతం తీసుకెళ్తే బిల్లులు కడితేనే పనులు ప్రారంభమవుతాయని చెప్పడం దారుణమన్నారు. కాగా ఈ విషయాన్ని మెదక్ ఎంపీ రఘునందర్ రావు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అధికారులతో మాట్లాడితే తూతూమంత్రంగా ఒకరోజు మాత్రమే తాత్కలికంగా పనులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్‌టీ లాగా ఏఆర్ఆర్, మెదక్‌లో ఎఆర్ఆర్ ట్యాక్స్‌లు కడితేనే పనులకు మోక్షం లభిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంతో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

**ఖబడ్దార్ ఎమ్మెల్యే..**

మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎన్నికల్లో సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మధ్యలో నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని లేకుంటే ఖబద్దార్ ఎమ్మెల్యే ప్రజలు మిమ్మల్లి నియోజకవర్గంలో తిరగకుండా చేస్తారన్నారు. ఏసీ రూముల్లో నుంచి ఎమ్మెల్యే ప్రజల్లోకి వస్తేనే ప్రజాపాలన సాధ్యమన్నారు. కాగా ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం రాని చర్చికి కోట్లాది రూపాయలు నిధులు మంజురు చేసి, ప్రభుత్వానికి ఆదాయ వనరులు ఇచ్చే ఏడుపాయలను విస్మరించడంతో బీజేపీ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి ఏడుపాయల పర్యటనలో రూ. 32 కోట్ల నిధులను కేటాయించారని, ఆ నిధులు సైతం పంచాయితీరాజ్ శాఖ ద్వారానే కేటాయించారని, ఎండోమెంట్ ద్వారా కేటాయించలేదన్నారు. ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నియోజకవర్గ సమస్యలను పరిష్కారించడంతో పాటు ఏడుపాయల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న శివరాత్రికి ఏడుపాయలకు భక్తులు భారీగా వస్తారని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రామాయంపేట్ నియోజకవర్గం కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నిద్రమత్తులో నుంచి మెల్కోని ప్రజల సమస్యలను పరిష్కారించాలని, లేనిపక్షంలో బీజేపీ తరపున గ్రామాగ్రామానా ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి ఎమ్మెల్యే వైఫల్యాలను వివరిస్తామన్నారు. ఈ దీక్షలో లింగం, సంజీవ్, దుర్గయ్య, మెట్టు లింగం, పాగాలా ఎల్లంయాదవ్, కమ్మరిపల్లి ఎల్లయ్య, నరేష్‌గౌడ్, వెంకట్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వడ్ల శ్యాములు, బానుచందర్, ఎల్లగౌడ్, కార్తీక్, లక్ష్మన్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకంగా జరగాలి



**మల్కాజిగిరి, జనవరి 12 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రవాణ, బిసి వెల్ఫేర్ మరియు హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన హైదరాబాద్ జిల్లా సన్నాహక సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే క్రమంలో దరఖాస్తు చేస్తున్న వారి అర్హత విషయంలో ప్రభుత్వం కొన్ని సాంకేతిక సవరణలు చేయాలని, యెల్లో కలర్ ప్లేట్ టాక్సీ డ్రైవర్లను కూడా కారు ఓనర్లుగా గుర్తించడం ద్వారా పేదలకు అన్యాయం జరుగుతుందని, వికలాంగుల జాబితాలో తలసేమియా వ్యాధి గ్రస్తులను,కేమో చేయించుకునే వారిని డయాలసిస్ పేషెంట్లకు కూడా సదరం సర్టిఫికెట్ జారీ చేసి వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.రేషన్ కార్డుల పంపిణీ పారదర్శకంగా ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని,ఎప్పటికప్పుడు రేషన్ కార్డు లో మరణించిన వారి పేర్లను తొలగించి, కొత్తగా పెళ్లి చేసుకున్న వారి పేర్లను నమోదు చేయాలని, అధికారుల అలసత్వం, సమన్వయ లోపంతో జియో టాగింగ్ లేకుండానే అధికారులు కూర్చున్న చోటికే ప్రజలను రప్పించి ఫోటోలను సేకరించడం సమాజసం కాదని. ప్రణాళిక బద్ధంగా ఇంటింటికీ తిరిగి నమోదు చేసుకోవాలని మంత్రిని కోరారు.వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఉంటున్న లబ్ధిదారుల పేర్లను కూడా జాబితాలో పొందుపరచడం జరిగింది, వక్ఫ్ స్థలాల్లోని వారికి నిర్దిష్టమైన ప్రణాళిక సిద్ధం చేసి వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఉంటున్న పేద ప్రజలకు కూడా పథకాల్ని అందించాలని కోరారు.

## నేడు హైడ్రా ప్రజావాణికి సెలవు

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** ప్రతి సోమవారం హైడ్రా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సంక్రాంతి పండగ సెలవులు కారణంగా యీ నెల 13న ప్రజావాణి వుండదని హైడ్రా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రభుత్వ సెలవులులో ప్రజావాణి వుండదని గతంలో ప్రకటించిన విషయం విధితమే. వచ్చే సోమవారం (20.1.25) ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి కొనసాగిస్తామని హైడ్రా ప్రకటించింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఎంతో సాయం

● జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**చేర్యాల, జనవరి 12 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఎంతో సహాయపడుతుందని జనగామ డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన తీగుళ్ళ మల్లవ్వకు మంజూరైన 60వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మండల అధ్యక్షులు కొమ్ము రవి, రెండవ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం, సిద్దిపేట డిసిసి కార్యదర్శి పుర్మ ఆగం రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్క సంతోష్ రెడ్డి, డైరెక్టర్ బైరగోని భాను గౌడ్, బందీగ రాకేష్ కృష్ణ, భూమని బాలరాజు, జంగని రవి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ, దేశ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించాలి



**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** సామాజిక సేవ, దేశ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడంలో నేటి యువత కీలక భూమిక పోషించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ యువతకు బలీయమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని వారు అన్నారు.యువత విద్య, ఆరోగ్యం, వారి హక్కులను పరిరక్షించడం, హామీ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి పెడితే అధిక యువ జనాభా కలిగిన మనదేశం విపరీతమైన వృద్ధిని సాధించవచ్చన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన యూత్ ఇన్ ఇండియా 2022 నివేదిక 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులందరినీ యువతగా భావించిందని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక 2021లో దేశ జనాభాలో యువత 27.2 శాతంగా ఉన్నారని, ఈ వాటా 2036 నాటికి 22.7 శాతానికి తగ్గుతుందని అంచనా వేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత దేశ భవిష్యత్తు అని చెప్పడంతోనే సరిపోదని, దేశ సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆశించిన ఫలితాలు, అనుకున్న లక్ష్యాలను చేరగలమన్నారు. వేగంగా విజయ తీరాలు చేరాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, జట్టు పని, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,నాయకులు హేమంత్ కుమార్,వంశీ, అరుణ్, సీపీఐ నేతలు ప్రభాకర్ రెడ్డి, చెట్టుకింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రజక ఆత్మగౌరవ భవనానికి మోక్షం ఎప్పుడో..?

● స్థల కేటాయింపు జరిగి ఇన్నేళ్లైన ముందుకు సాగని పనులు

● రేవంత్ సర్కారు పై రజకుల ఆశలు అడి ఆశలేనా.?



**బోడుప్పల్, జనవరి 12 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని చాకలి(రజక) కులంపై సర్కారుది సవతి తల్లి ప్రేమే అనేది తెలిపోయింది.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాల పేరిటా స్థలాలు కేటాయించిన సంగతి అందరికీ విదితమే కానీ అందులోనూ రజకులకు పూర్తిగా అన్యాయమే జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలనే ఉద్దేశ్యంతో తేది: 05/09/2018 న జీవో ఎంఎస్ నెంబరు 189 ద్వారా కొన్ని కులాలకు ఉప్పల్ బగాయత్, కొందరికి వేరు వేరు చోట్ల స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి నిర్మాణాలు కూడా చేపట్టారు. రజకుల కోరలు మేడిపల్లి మండల పరిధిలో 2 ఎకరాలు కేటాయిస్తూ జీవో కూడా జారీ చేసారు. కానీ నిర్మాణానికి ఎలాంటి నిధులు కేటాయించలేదు సరికదా హద్దులు కూడా చూపించకపోవడంతో ఆ ప్రభుత్వ భూమిపై భూరాబందులు కన్నుపడింది. అప్పటికే ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న నాయకులు ఇదే ఆదనుగా భావించి అధికారపార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో గత అనుభవంతో దొంగ పట్టాలను సృష్టించి అమాయక ప్రజల నుండి లక్షల సొమ్ము కాజేసేందుకు రంగం సిద్ధం చేసి బయనా కూడా జేబులో వేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సదరు ప్రజాప్రతినిధి భర్తపై బాధితుల ఒత్తిడి పెరిగింది తాను ఇంతవరకు ప్రజలను మభ్యపెట్టి నమ్మించి పోగుచేసుకున్న సొమ్ము తిరిగి అడుగుతుండడంతో అధికార పార్టీలోకి మారి ఇప్పుడు కొత్త రాగం అందుకున్నారు. రజక సంఘానికి కేటాయించిన భూమికి సంబందించిన జీవో రద్దు అయ్యిందని మీకు మీ స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు అప్పుడపుడు మంత్రులు, నాయకులను కలుస్తున్నట్లు ఫొటోలు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే రజకుల ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన భూమిని రక్షించి భవన నిర్మానానికి అవసరమైన నిధులు కేటాయించవలసిందిగా సంఘ నాయకులతో పాటు మాజీ మంత్రి,శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య నేతృత్వంలో గత శాసన సభ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కలిశారు. రజక సంఘం నాయకుల విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రే స్వయంగా హామీ ఇచ్చి ఒకవైపు నెలలు గడుస్తున్న స్థానిక అధికారుల నుండి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రజకులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు చదును చేయించి నివాసయోగ్యంగా మార్చుకోనేందుకు ప్రయత్నిస్తుండడం మరికొందరు శాశ్వత భవనాలు కూడా నిర్మించుకోవడం చర్చనీయాంశమైంది. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణలు జరుగుతున్నాయని ఫిర్యాదు మేరకు మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులు గతంలో కూల్చిన నిర్మాణలను పండగ సెలవులు రావడంట్తో తిరిగి నిర్మిస్తుండడంతో అక్రమార్కులకు మేడిపల్లి మండల రెవిన్యూ అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయమై రజకసంఘ నాయకులు ఫిర్యాదు చేసినా కనీసం క్షేత్రస్థాయిలో విచారణ జరపకపోవడం పట్ల ఆగ్రహిస్తున్నారు. జిల్లా కలెక్టర్,రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి తప్పుడు ఇంటి పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని అమాయకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై,అక్రమార్కులకు అండగా నిలుస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు అవసరమైతే రాష్ట్రం వ్యాప్తంగా ఉద్యమం చేపట్టెందుకు సిద్ధంగా ఉన్నామని రజక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వివేకానందున్ని ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో నడవాలి



● టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

**శివ్వంపేట, జనవరి 12 (జనంసాక్షి) :** మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దొంతి గ్రామంలో మాజీ సర్పంచ్ ఫణి శశాంక్ శర్మ గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉమా లక్ష్మీకాంతారావు, పులిమామిడి నవీన్ గుప్త, ఆముద యాదగిరి, భవన్నగారి శ్రీనివాస్, వారాల గణేష్, గడ్డం రాజు, షేకు అలీ, వంజరి గౌరీశంకర్ గ్రామస్తులు, ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ఉండాలి



దబ్బ వాగు వద్ద పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





**ఖానాపురం, జనవరి 12 (జనంసాక్షి)**

దబ్బ వాగు వద్ద గోదావరి జలాలకు, పాఖాల కట్టమైసమ్మ వద్ద పూజా కార్యక్రమాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పాకాల ఆయకట్టు రైతులతో పాటు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాకాల ఆయకట్టు రైతుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండో పంటకు గ్యారెంటీగా సకాలంలో గోదావరి జిల్లాలు అందించే మహా సంకల్పంలో భాగంగా దుబ్బవాగును సందర్శించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊళ్లోకి వస్తే ప్రజలు నిలదీస్తారనే భయంతోనే రైతు భరోసా అని డ్రామా. ఎన్నికలు అయిపోయాక అవన్నీ ఏమీ ఉండవు. పాకాల ఆయకట్టు రైతులు క్షేమాన్ని కోరుతూ రెండో పంటకు ఉపయోగపడే విధంగా పాకాల చెరువుకు 3 టీఎంసీల నీళు ,,రంగయ్య చెరువు ప్రాజెక్టుకు 2 టీఎంసీల నీళ్లు అధికారికంగా కేటాయించబడినది. మొత్తం కలిపి 5 టీఎంసీల నీళ్లతో 60 వేల ఎకరాల పంట పండించే అవకాశం ఉన్నదని తెలిపారు. అధికార పార్టీ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించండి, పాకాల ఆయకట్టు పండే పంటకే , పండుతున్న పొలాలకే నీళ్లు ఇవ్వడమే కాకుండా ఖానాపురం, నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట మండలంలో ఈ రెండు ప్రాజెక్టుల కింద ఎత్తైన ప్రాంతాలకు కూడా నీళ్ల అందించే సర్వే పూర్తయింది, రూట్ మ్యాప్ కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దగ్గర పెండింగ్ లో ఉంది అన్నారు. ఆనాడు పాకాల వాగు మీద 3 చోట్ల బ్రిడ్జిలు మంజూరు తీసుకొస్తే, టెండర్లు అయినటువంటి బ్రిడ్జిల టెండర్లను రద్దు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది.. టెండర్లు రద్దు కాకుంటే ఇప్పటివరకు బ్రిడ్జిలు కట్టడం పూర్తయిపోయేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టెండర్లు రద్దు చేయించడం ద్వారా అటు ఖానాపురం, చెన్నారావుపేట సంబంధించిన రైతులు పంట తీసుకురావాలన్న, కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలన్న, యూరియా బస్తాలు మోసుకొని వెళ్లాలన్న, ట్రాక్టర్లు వెళ్లాలన్న, మహిళలకు,రైతులకు నడిచి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ జెడ్పిటిసి, పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ నాయకులు ,మాజీ వైస్ ఎంపీపీ ,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల, గ్రామ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై సమన్వయ సమావేశం

జిల్లా అధికారులకు సూచనలు చేసిన మంత్రులు

**ములుగు బ్యూరో,జనవరి12(జనం సాక్షి):**



ఆదివారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,గండ్ర సత్యనారాయణ,కెఆర్ నాగరాజ్,తెల్లం వెంకట్రావు,హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు,ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు మృతి

**పర్వతగిరి, జనవరి 12 (జనంసాక్షి)**



వరంగల్ జిల్లాలో అప్పుల బాధ తాళలేక ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. పర్వతగిరి మండలం సోమ్లా తండాకు చెందిన భూక్య వెంకన్న (వయసు 25) 12 ఎకరాలు కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక పురుగులు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అది గమనించిన కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

ఏడుగురు వ్యక్తులతో పాటు 59780 నగదు స్వాధీనం

**చెన్నూర్, జనవరి 12 (జనంసాక్షి)**



కోటపల్లి మండలంలోని బొప్పారం నాగంపేట గ్రామ శివారు ఉన్న అడవి ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారు అన్న సమాచారం మేరకు స్థావరంపై ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు జనగామ మల్లయ్య తండ్రి లక్ష్మయ్య నేతకాని గ్రామం కొండంపేట్ , పొట్టాల రాజేందర్ తండ్రి ముత్తయ్య నేతకాని కొండంపేట్ ,రాజేష్ తండ్రి రామయ్య నేతకాని కొండంపేట్, దుర్గం రమేష్ తండ్రి పరదేశి నాగంపేట్, చిప్పకుర్తి బాపు తండ్రి లక్ష్మయ్య నాగంపేట, వెంకట్ తండ్రి లచ్చయ్య కోయ కొండపేట, గాండ్ల రవి తండ్రి ఆగయ్య కల్లంపేట్ వ్యక్తులను అదుపులోనికి తీసుకొని 10 మొబైల్ ఫోన్లో 59 వేల 780 నగదు స్వాధీనం చేసుకొని, వారి వద్ద నున్న నాలుగు బైకులను సీజ్ చేశారు. పోలీసుల రాకను గమనించిన పందెం రాయుళ్లు తమ వాహనాలను అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకోవడం జరిగిందని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

# బిఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది

**హుస్నాబాద్, జనవరి 12(జనంసాక్షి)**

**భువనగిరి బిఆర్ఎస్ కార్యాలయంపై దాడి పిరికిపందల చర్య**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



ఇందిరమ్మ రాజ్యం తెచ్చామంటూ నీతులు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల కార్యాలయాల పైన దాడులకు తెగబడటం హేయమైన చర్య అని, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు దాడిని తిరిగి పందల చర్యగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో అభివర్ణించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపైన దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఇందిర రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారని దుయ్యబట్టారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, యూత్ కాంగ్రెస్ నాయకులను పంపి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్యఅని అన్నారు. ఎన్నుకున్న ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాల పైన దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారిందని, దాడులు, గుండాగిరి తమ మార్కు పాలన అని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంటుందన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జోలికి, కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. వెంటనే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారి తో పాటు, వారి వెనుక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పాలన చేతకాక మీ అసమర్థతను ప్రశ్నిస్తే దాడులకు తెగబడతారా అని ప్రశ్నించారు.

ఎన్ని దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిక్కచ్చిగా ప్రశ్నిస్తామని, ప్రజల్ని చైతన్యవంతులను చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనను అంతమొందించి గద్దె దించే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిల అరెస్టులను తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కలేరని విమర్శించారు.

# పల్లెల్లో సంక్రాంతి సంబరాలు

**రాజోలి, జనవరి 12 (జనంసాక్షి) :**



**సంక్రాంతి సంబురాలకు సర్వం సిద్ధం**

**నేడు భోగి, రేపు సంక్రాంతి ఎల్లుండి కనుమ**

**పిండి వంటల ఘుమఘుమలు..ఊరూరా క్రీడోత్సవాలు**

హిందువులు జరుపుకొనే పెద్ద పండుగలలో ప్రధానమైనది సంక్రాంతి ఒకటి. సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయంలో మకర సంక్రాంతి పండుగను జరుపుకొంటారు. రైతులు పండించిన పంటలు చేతికొచ్చిన వేళ ఈ పండుగను మూడు రోజుల పాటు ఉత్సాహంగా జరుపుకొంటారు. సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగను చేసుకోనున్నారు. సంక్రాంతి పండుగకు ఊరూవాడ పోటీలు నిర్వహిస్తున్నారు. కొందరు ఇప్పటికే ఆయా ఊర్ల పేర్లతో క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లు మొదలుపెట్టారు. మరికొందరు పండుగ సెలవులు మొదలుకాగానే పోటీల నిర్వహణ కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు.

**ముగ్గులు వేసి..రంగులు అద్ది**

సంక్రాంతి పండుగ సమయంలో గ్రామాలతో పాటు కాలనీల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. భోగి పండుగకు ముందు రోజు చాలాచోట్ల పోటీల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో డప్పు చాటింపు వేయించారు. కాలనీల్లో అసోసియేషన్ సభ్యులు పోటీల గురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందరూ పాల్గొనేలా ఒక్కొక్కరిని కలుస్తున్నారు. సంబురంగా పోటీలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేస్తున్నారు. ఒక్కచోటకు చేరడం వల్ల సంబంధాలు మరింత మెరుగవుతాయని, కష్ట సుఖాలు పంచుకునేందుకు సమయమూ దొరుకుతుందని అసోసియేషన్ల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

**ఊరూవాడా నెలకొన్న సందడి**

పల్లెలు, పట్టణాలకు సంక్రాంతి పండుగ శోభ వచ్చేసింది. ఊరువాడ పండుగ సందడి మొదలైంది. ఇంటింటా పిండివంటలు ఘుమఘుమలు ఆహా అనిపిస్తున్నాయి. సకినాలు, అరెసలు, లడ్డూలు వంటి రకరకాల పిండివంటల తయారీలో మహిళలు బిజీబిజీగా ఉన్నారు. ఊరువాడ భోగి, సంక్రాంతి, కనుమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నేడు భోగి పండుగను జరుపుకోనున్నారు. దీంతో మార్కెట్లు రద్దీగా మారాయి. రంగులు, గరిక, పేడ, రేగుపండ్లు కొనుగోలు చేస్తున్నారు.

**ఎక్కడ పుట్టామన్నది లెక్క**

పుట్టిన ఊరును కన్నతల్లిని ఎవరూ మరచిపోరు. అలాంటి కన్నఊరు సంక్రాంతి పండుగ ప్రతి ఏటా పట్నంవాసులకు మధుర జ్ఞాపకాలను మిగుల్చుతుంది. బతుకుదెరువు కోసం పట్నం వెళ్లినా పల్లె సంస్కృతి మదిలోనే మెదులుతూ ఉంటుంది. చదువుకున్న రోజులు స్నేహితులతో ఆడుకున్న ఆటలు, వచ్చీరాని పాటలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు తాతయ్యలతో సరదాగా చెప్పిన కబుర్లు గుర్తుకురావడంతో మనసులో గూడు కట్టుకున్న ఆనందోత్సాహం మనిషి మనసును పులకింపజేస్తుంది. అంతటి సరదాను అందరితో పంచుకోవడం కోసం పల్లెకు వెళ్లాల్సిందే మరి.

**దారులన్నీ పల్లెవైపే..**

ఇప్పటికే బయట రాష్ట్రాల్లో స్థిరపడిన వారు సొంత ఊర్లకు తరలివస్తుండటంతో ప్రధాన రహదారుల వెంబడి రద్దీ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్టీసి ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. వారం రోజుల ముందుగానే బస్సులు, రైళ్లకు రిజర్వేషన్లు చేసుకుని సిటీ తీపిని పల్లెల్లో ఉన్న అమ్మానాన్నలకు తినిపించేందుకు పయనమయ్యారు. గత వారంరోజుల నుంచి బస్సులు, రైళ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ప్రైవేటు ట్రావెల్స్ సైతం బిజీ అయిపోయాయి.

# ప్లాంట్ భూమి ఎవరు కొనకూడదు



**శాలివాహన పవర్ ప్లాంట్ ముందు కార్మికుల నిరసన**

**కార్మికుల బకాయిలు చెల్లించాలని డిమాండ్**


**మంచిర్యాల ప్రతినిధి జనవరి 12 (జనంసాక్షి)**

శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి 26 నెలలు గడుస్తున్న కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ చెల్లించకుండా కంపెనీ యాజమాని మల్కా కొమురయ్య మోసం చేస్తున్నారని కార్మికులు కంపెనీ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాలలో గల శాలివాహన పవర్ ప్లాంట్ మూసివేసి గత 26 నెలలు గడుస్తున్న కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. శాలివాహన పవర్ ప్లాంట్ కంపెనీ యాజమాని మల్కా కొమురయ్య (ప్రస్తుతం బిజెపి పార్టీ నుండి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న అభ్యర్థి) కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేయాలని చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా కంపెనీ భూములను యజమాని కొమరయ్య అమ్ముకోవడానికి చూస్తున్నారని మా బకాయిలు చెల్లించకుండా అట్టి భూములు ఏ రియల్ ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేయకూడదని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా కంపెనీకి సంబంధించిన భూములు కొనుక్కున్నా కూడా అట్టి భూములలో ఎలాంటి ప్లాట్లు వెంచర్ పెట్టకుండా కార్మికులందరం కలిసి అడ్డుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుంటాల శంకర్,మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్,శెట్టి శ్రీనివాస్,బివి ప్రసాద్,కార్యదర్శి నిమ్మ రాజుల సత్యం,ఉపాధ్యక్షులు సగ్గుర్తి ఆనంద్ రావు,కాయితి శ్రీనివాస్,పెంట సత్యం,ఎస్ తిరుపతి,కె బుచ్చయ్య,ఈ.శంకర్, కార్మికులు పాల్గొన్నారు.

# చిన్ననాటి నుంచే క్రీడలపై అవగాహన కల్పించాలి

రాష్ట్రస్థాయి చెస్ పోటీలు, ఫుట్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి 12 (జనంసాక్షి)**





యువజన క్రీడోత్సవాల సందర్భంగా, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో, ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలను, ఫుట్ బాల్ పోటీలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే చదువుతోపాటు క్రీడల్లోనూ తర్ఫీదు ఇవ్వాలని క్రీడల వలన దేహదారుడెం సమకూరడంతో పాటు మానసికోలాసం లభిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రతి నియోజకవర్గ మండల స్థాయిలలోనూ క్రీడా మైదానాలను అందుకు కావలసిన సామాగ్రిని పూర్తిస్థాయిలో అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుంద న్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్,విభూది నారాయణ నక్క రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 7వ డివిజన్ హౌసింగ్ బోర్డులో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :**



ఆదివారం రోజు హౌసింగ్ బోర్డ్ కాలనీ గ్రంథాలయంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినవి. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవిసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ ప్రకాష్ మాట్లాడుతూ... స్వామి వివేకనంద ఎందరికో యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఉక్కు నరాలు, ఇనుప కండరాలు కలిగిన యువత ఈ దేశానికి ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ వివేకానందుల్లా ఆలోచించాలని మన సంస్కృతి సాంప్రదాయాలను వివిధ ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత నేత స్వామి వివేకానంద అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమం లో నల్ల గణపతి రెడ్డి, కె.బాల్ కిషన్, శంకరాచారి, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ రావు, వీరేశం, చంద్రమౌళి, రాజ్ కుమార్, సాగర్, భాస్కర్ రెడ్డి, రామ్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 13 జనవరి 2025

# సేద్యానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా..

- భూమి లేని పాస్ బుక్‌లున్నా రైతులను గుర్తించాలి
- రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ఇందిరమ్మ రాజ్యంలో పేదవాని ఇంటి కల నెరవేరుతుంది
- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- అధికారులు విధులని భాధ్యతగా నిర్వహించాలి
- రాష్ట్ర రోడ్లు, బిల్డింగ్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నలగొండ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** సేద్యానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద12000 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ లోని ఉదయ్ ఆదిత్య భవన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు పై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులు,శాసన సభ్యులతో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా శాసన మండలి చైర్మన్ మాట్లాడుతూ భూమి లేకుండా చాలా మందికి పాస్ బుక్ లు మంజూరు చేసారని వాటిని అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి వారికి రైతు భరోసా నుండి తొలగించాలని అధికారులకి సూచించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని కూలీలకి సంవత్సరానికి12000 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని లబ్దిదారులని జాగ్రత్తగా గుర్తించాలని,తలసరి ఆదాయం లో సిక్కిం తర్వాత తెలంగాణ నే ముందంజలో ఉంది కానీ రేషన్ కార్డు దరఖాస్తులు చాలా వచ్చాయని వాటిని క్షేత్ర స్థాయి లో పరిశీలిస్తూ అర్హులకి మాత్రమే నూతన కార్డులు జారీ చేయాలని అధికారులకి సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో పేదల సంక్షేమం,అభివృద్ధి చేయటమే మొదటి ధ్యేయం అన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో ప్రజల వద్దకే పాలన తీసుకొచామని అధికారులు విధులని భాధ్యత తో నిర్వహించాలని సూచించారు.గత ప్రభుత్వం పదేళ్ళ కాలంలో నల్గొండ నియోజకవర్గం లో 797 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాత్రమే ఇచ్చారు కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకి ఇవ్వలేదని,ఈ ప్రజా ప్రభుత్వం లో ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లులు మంజూరు చేసి పేద వారి ఇంటి కల నెరవేరుస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా గుర్తించి మంజూరు చేయాలని అధికారులకి సూచించారు.ఆర్థికవేత్త, స్వర్గీయ మన్మోహన్ సింగ్ ఆలోచనతో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం భూమి లేని కూలీలకి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రెండు విడతలలో12000 ఇస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముగ్గురు కలెక్టర్లు బాగా పని చేస్తున్నారని,వారికి అధికారులు సహకరించి పేదల సంక్షేమం కోసం ఏ ఒక్క అర్హుని వదలకుండా అన్ని పథకాలు అందేలా చూడాలన్నారు. నల్గొండ జిల్లాని ప్రథమ స్థానం లో ఉండేలా చూడాలని సూచించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ఒక్క సంవత్సరం కాలంలోనే 40 వేల కోట్ల రూపాయాలతో రైతు సంక్షేమం చేపట్టడం జరిగిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రణాళిక బద్ధంగా ప్రజలకు మాట ఇచ్చినందుకు మహాలక్ష్మి పథకం,రైతు రుణమాఫీ,ఆరోగ్య శ్రీ,500 రూపాయలకె గ్యాస్ లాంటి పథకాలు అమలు చేశామని75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు మంజూరు లాంటి పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,శాసన సభ్యులు బాలు నాయక్,నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,వేముల వీరేశం,మందుల సామెల్,జై వీర్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి,యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంతరావు, సూర్యాపేట కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్,ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు,ఆర్డివోలు,తహసీల్దార్ లు,వ్యవసాయ శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి, జనవరి 12 (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు,పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కోరారు.

## వరంగల్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ ఈస్ట్, జనవరి 12 (జనంసాక్షి) :** భోగి, మకర సంక్రాంతి ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లా ప్రజలను కోరారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి జిల్లా ప్రజలలో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవాలని సంక్రాంతి సందర్భంగా ఆమె జిల్లా ప్రజలతోపాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి వ్యక్తి హల్చల్

**బోథ్, జనవరి 12 (జనంసాక్షి) :** వాటర్ ట్యాంక్ ఎక్కి ఓ వ్యక్తి హల్చల్ చేశాడు.చివరకి పోలీసులు సర్ధిచెప్పడంతో కిందకి దిగివచ్చారు.వివరా లీలా ఉన్నాయి బోథ్ మండల రఘునాథ్ పూర్ గ్రామానికి చెందిన బలరాం మానసికంగా మతిస్తితం కోల్పోయి దన్నూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎక్కి హల్చల్ చేశాడు.గ్రామంలో కాసేపు ఉత్కంఠ నెలకొంది,పోలీసులు సర్ది చెప్పడంతో వ్యక్తి కిందకి దిగివచ్చాడు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న విద్యాధికారి



**పాపన్నపేట, జనవరి 12 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.ఆదివారం యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు.అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేశారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం,తలానీలాలు,బోనాలు పలు మొక్కులు చెల్లించారు.కానుకలను హుండీలో వేశారు.దీవించమ్మా..వనదుర్గమ్మ తల్లి అని భక్తులు వేడుకున్నారు.ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి తగు ఏర్పాట్లు చేశారు.

## మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రుల ఆర్థికసాయం



**చెన్నారావుపేట, జనవరి 12 (జనంసాక్షి) :** ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన చెన్నారావుపేట గ్రామానికి చెందిన వజ్జంతి రాజు కుటుంబానికి తనతో 10వ తరగతి చదివిన చిన్ననాటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం రూ.15 వేల 500 ఆర్థిక సహాయంను తన కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు మాదాసి రమేష్, వజ్జంతి నాగరాజు, మంద విక్రం, గొట్టె రాజేందర్, ఆకుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారత ఉపరాష్ట్రపతిని కలిసిన మల్గారి వైభవ్ రెడ్డి



**చేవెళ్ళ, జనవరి 12 (జనంసాక్షి) :** మొయినాబాద్ మండల పరిధి అజీజ్ నగర్ ద వెన్యూ కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం లను మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం తో పాటు కలిసిన చేవెళ్ల బిజెపి నాయకులు డాక్టర్ మల్కారి వైభవరెడ్డి, గుండన్నగారి వెంకట్ రెడ్డి, మామిడి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపజయాలకు కుంగిపోవొద్దు..ఆత్మవిశ్వాసంతో అడుగు ముందుకేయండి

- మీ ఆలోచన తీరే విజయానికి దారి చూపుతుంది
- జాతీయ యువజన దినోత్సవంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, జనవరి 12 (జనంసాక్షి) :** అపజయాలకు కుంగిపోవొద్దని.. మీలో ఉన్న శక్తిని గుర్తించి ఆత్మ విశ్వాసంతో అడుగు ముందుకేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు యువతకు సూచించారు. స్వామి వివేకానంద బోధనలను స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆదివారం దోమల్ గూడలోని రామకృష్ణ మఠ్ లో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై యువతకు దిశా నిర్దేశం చేశారు. నేటి తరం యువత చిన్న చిన్న సమస్యలకే కుంగిపోతుంది. ఒక అపజయం ఎదురైతే చాలూ.. మా వల్ల ఏదీ కాదేమోననే నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లే ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతుంటాయి. వాటన్నింటిని ఎదుర్కొని ముందుకు సాగితేనే విజయం దక్కుతుందని తెలుసుకోవాలి. యువత తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదు' అని అన్నారు. మీ ఆలోచన తీరే మిమ్మల్ని విజయం వైపు నడిపిస్తుంది. మీ తల్లిదండ్రులు, గురువులు.. ఇలా ఎవరో ఒకరు వచ్చి చేయి పట్టి నడిపిస్తారనే భావన నుంచి బయటకు రండి. మీ జీవితాన్ని మీరే తీర్చిదిద్దుకోవాలి. క్రమ శిక్షణ, నిరంతర శ్రమ, పాజిటివ్ థింకింగ్ ను అలవర్చుకోవాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు కావాలి' అని సూచించారు. ఈ దేశానికి మీరే నిజమైన ఆస్తి. నేను బాగుంటే చాలూ అనే స్వార్థంతో కాకుండా దేశం కోసం.. సమాజం కోసం ఆలోచించండి. మీ చుట్టూ ఉన్న వారికి సాయం చేయండి. అప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుంది. ఆధ్యాత్మిక, మానవత విలువలను అలవర్చుకోండి. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించండి' అని సూచించారు. యువతను జాగృతం చేసి సన్మార్గం వైపు నడిపించేందుకు రామకృష్ణ మఠ్ చేస్తున్నకృషి అభినందనీయం. యువతలో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ.. వారిలో దాగి ఉన్న శక్తిని వెలికి తీస్తుంది. నేను చదువునే రోజుల్లో ఇక్కడికి అనేక సార్లు వచ్చాను. ఉమ్మడి ఏపీలో మంత్రిగా ఉన్నప్పుడు వచ్చాను. ఇప్పుడు వచ్చాను. ఇక్కడికొచ్చిన ప్రతిసారి నాలో ఒక పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. ఆ ఎనర్జీ నన్ను నా లక్ష్యం వైపుకు నడిపిస్తుంది' అని వివరించారు. కార్యక్రమంలో తులక్ మ్యాగజైన్ ఎడిటర్ గురుమూర్తి, రామకృష్ణ మఠ్ అధ్యక్షుడు స్వామి బోధమయానందా జీ తదితరులు పాల్గొన్నారు.

## యువతతోనే నవ సమాజ నిర్మాణం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 12 (జనంసాక్షి) :** యువతతోనే నవ సమాజం నిర్మాణం జరుగుతుందని తారా ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపారు. ఆదివారం సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు, నెహ్రూ యువ కేంద్ర, ఎన్సిసి, యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల శాఖ సహకారముతో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీ కాసిం బేగ్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశము భారతదేశమని, మన దేశానికి భవిష్యత్తులో దశ ,దిశను నిర్ణయించేది ఈ యువతరమేనని, యువత ద్వారానే నవ సమాజ నిర్మాణము జరుగుతుందని తెలిపినారు. భారతదేశము వేద భూమి, కర్మభూమి, ధర్మభూమి అని, ప్రపంచానికి సంస్కృతి సాహిత్యాలు, భగవద్గీత, ఉపనిషత్తులు, అంతరిక్ష విజ్ఞానాన్ని, వైద్య విజ్ఞానము వంటి వాటిని పూర్వకాలమునాడే మన దేశం ప్రపంచానికి అందించిందని తెలిపినారు. అటువంటి భారత భూమిలో జన్మించడము మన అందరి అదృష్టమని, మనదేశంలో మట్టి కూడా మాణిక్యమేనని ఇక్కడ స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస వంటి అనేకమంది యుగపురుషులు జన్మించి తరించినారని, వీరు అందించిన మానవీయ, ఆధ్యాత్మిక విలువలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. యువతరం అంటేనే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ ఒకరు యువతకు ఆధ్యాత్మిక గురువు అయితే మరొకరు యువతలో ఉత్సాహాన్ని నింపే వ్యక్తి స్వామి వివేకానంద ఆదర్శాలను, అతడు ప్రపంచానికి అందించిన మానవీయ విలువలను నేటి యువత ఆచరిస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలని తెలిపినారు. ఏ దేశ అభివృద్ధిలోనైనా యువతదే ప్రధాన భాగస్వామ్యం ఉంటుందని, యువత తలచుకుంటే దేనినైనా సాధిస్తుందని తెలిపినారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదయ్యకుమార్ మాట్లాడుతూ యువత వివేకానందుని ఆదర్శాలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి సాయిరాం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాదగౌని మానస గౌడ్‌కు సేవా రత్న పురస్కార్ అవార్డు



**వనపర్తి, జనవరి 12 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా పరిధిలోని పాన్ గల్ మండలం, చింతకుంట గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మెన్ బాదగౌని కుమార్ గౌడ్, శారదమ్మ దంపతుల కూతురు,షైన్ ఎ లైఫ్ ట్రస్ట్ ఫౌండర్ మానస గౌడ్ కు వివేకానంద 163వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సేవా రత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు. హైదరాబాద్ లోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 గురిని సేవా రత్న పురస్కార్ అవార్డుకు ఎంపిక చేయగా, వారిలో బాదగౌని మానస గౌడ్ కూడా ఉండడం గమనార్హం. భారత్ వికాస్ పరిషత్ ప్రముఖుల చేతులమీదుగా ఆమె ఈ పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మానస గౌడ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రముఖులు వివరిస్తూ అభినందించారు.కాగా మాసగౌడ్ తాతయ్య,ప్రముఖ ఆబ్కారీ కాంట్రాక్టర్ (ముస్తాదర్)గా పని చేసిన బాదగౌని జగన్నాథం గౌడ్, తండ్రి కుమార్ గౌడ్ లు దాతలుగా ప్రసిద్ధి చెందారు. పరిసర గ్రామాల ప్రజల వివాహాలు, వైద్య చికిత్సలకు ఆర్థిక సాయం చేసి ఆపన్నులను ఆదుకున్నారు. వారి ఆశయ సాధనలో భాగంగా మాస గౌడ్ కూడా సామాజిక సేవల్లో పాల్గొని పలువురు మన్ననలు పొందడం విశేషం. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రముఖులు సుబ్బారావు, హన్మంత్ రావు, పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శి మాధవిలత, నర్సింహా చారి, నర్సింహా రావు,మానస గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రిని శ్రీనివాసరెడ్డి కలిసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి, జనవరి 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గౌరవ రెవిన్యూ, గృహ నిర్మాణాల, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులి అనంతరం ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ రెడ్డిని, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య గారిని మంత్రి గారికి పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు స్వాగతం పలకడం జరిగింది.

## బొల్లిగుట్టను ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయొద్దు


- ఎమ్మెల్యేకు తండావాసుల వినతి



**యాచారం, జనవరి 12 ( జనంసాక్షి) :** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి అనుసంధాన గ్రామం బొల్లిగుట్ట తండాను సపరేట్ గ్రామపంచాయతీ చేయవద్దని పాత గ్రామపంచాయతీ గా ఉంచాలని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూదేడ్ల వెంకట్ రెడ్డి తండావాసులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని కోరారు. దీనికి సానుకూలత వ్యక్తం చేశారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రె శ్రీశైలం, జనరల్ సెక్రటరీ సాజిద్, ఎస్సీ సెల్ ప్రసిడెంట్ ముచర్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ ప్రశాంత్, ముక్తాల శివ గౌడ్,సభవట్ హరి, చంద్రు, సరియా, జన్య, శంకర్ రాములు, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు పీఫ్, పెన్షన్ ఇవ్వాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 12 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలోని సిఐటియు ఆఫీసులో ఆదివారం నాడు బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ...గత పది సంవత్సరముల నుండి బీడీ కార్మికులకు పీఎఫ్ ఇవ్వడం లేదని, పెన్షన్లు ఇవ్వడం లేదని 2014 ఫిబ్రవరి 28వ కటాఫ్ డేటు తొలగించి బీడీ కార్మికులకు అందరికీ పెన్షన్లు, పీఎఫ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీడీ కార్మికుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జన్నారం మండల బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ కన్వీనింగ్ బాడీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కామ్రేడ్ అంబటి లక్ష్మణ్, సభ్యులు దాసండ్ల రాజన్న మిర్యాల విజయ, అంబటి ప్రమీల, పాత సువర్ణ, ముల్కాల లక్ష్మి, దిగుట్ల రాజేశ్వరి గోపాల సత్యవ్వ, గోపాల రాణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికం వెలవెల!

రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది.

రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి.

పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి



విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు.

కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

# ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి



ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రోటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రోటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రోటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది. ఏఐజీ హాస్పిటల్స్‌లో మేము చేసే ప్రతి పనిలోనూ రోగులను కేంద్ర బిందువుగా ఉంచడమే మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శణం. ప్రోటాన్ బీమ్ థెరపీ సిస్టమ్, ఐబీఏతో వ్యూహాత్మక భాగస్వామ్యంతో అత్యాధునిక సంరక్షనను అందించే మా లక్ష్యంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తాయి. ఇందుకోసం గచ్చిబౌలీ క్యాంపస్‌లో క్యాన్సర్ రోగులకోసం ప్రత్యేకంగా 300 పడకలతో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నాం.

# డీ-మార్ట్ లాభం 723 కోట్లు




డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో

త్రైమాసికానికిగాను సంస్థ రూ.723. 54 కోట్ల కన్సాలి డేటెడ్ నికర లాభాన్ని గడిం చింది. డీ-మార్ట్ లాభం 723 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 11: డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్ లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723.54 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.690.41 కోట్ల కంటే ఇది 4.8 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 17.68 శాతం ఎగబాకి రూ.15,972.55 కోట్లకు చేరుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.13,572.47 కోట్లుగా ఉన్నది. నిర్వహణ ఖర్చులు 18.52 శాతం ఎగబాకి రూ.15,001.64 కోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ నెవెల్లీ నోరోన్హా మాట్లాడుతూ..పలు ఎఫ్ఎంసీజీ విభాగ ఉత్పత్తులను తగ్గించడం. మెట్రో నగరాల్లో స్టోర్లు అధికమవడం వల్లనే ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతున్నదన్నారు. గత త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో ఆర్డర్లు 21 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది.

# దూసుకుపోతున్న ఎల్ఐసీ




ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది.

ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యువల్ ప్రీమియం వసూళ్లలో ఎల్ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన సంవత్సరంలో ఎల్ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి.

# భారత్‌లో చొరబాటుకు బంగ్లా స్మగ్లర్ల యత్నం



బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాడ ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. బెంగాల్‌లోని మాల్దా జిల్లా సరిహద్దులో బంగ్లాదేశ్ చొరబాటుదారులను, స్మగ్లర్లను భారత సైనికులు మన భూ భాగంలోకి రాకుండా అడ్డుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నవాడ ఔట్‌పోస్ట్ సమీపంలో చొరబాటుకు యత్నిస్తున్న సాయుధులైన 20 మంది కదలికలను బీఎస్ఎఫ్ జవాన్లు గుర్తించారు. కొందరు అప్పటికే కంచెను దాటుకుని భారత భూభాగంలోకి వచ్చినట్టు గమనించారు. సైనికుల కళ్లు గప్పేందుకు చొరబాటుదారులు ఎక్కువ కాంతి గల ఫ్లాష్‌లైట్‌ను ఉపయోగించారు. చొరబాటుదారులను చెదరగొట్టేందుకు సైనికులు గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు జరిపారు.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే!




నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. నిరుడు తమ దేశంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మైనారిటీలపై జరిగిన దాడులు చాలావరకు రాజకీయ పరమైనవేనని బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. కొన్ని మాత్రం మత పరమైనవని అంగీకరించింది. ఈ దాడులపై నమోదైన కేసుల్లో 35 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది. తమపై గత ఏడాదిలో 2,010 మతపరమైన దాడులు జరిగాయని బంగ్లాదేశ్‌లోని హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ ఇటీవల ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుల కోసం పోలీసులు వాట్సాప్ నంబరును అందుబాటులోకి తెచ్చారని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం తెలిపింది.

# ఈ ఏడాది భారత ఆర్థిక స్థితి కొద్దిగా బలహీనం

ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పటికీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. ప్రపంచ ఎకానమీ నిలకడగా పెరుగుదల ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అంచనా ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక పరిస్థితి నిలకడగా పెరగనున్నప్పటికీ భారతదేశ ఆర్థిక స్థితి మాత్రం స్వల్పంగా బలహీనపడే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జీవా అభిప్రాయపడ్డారు. ప్రధానంగా అమెరికా వాణిజ్య విధానం ఆధారంగా ప్రపంచంలో ఈ ఏడాది అనిశ్చితి ఏర్పడే అవకాశం చాలా ఉన్నట్టు ఆమె చెప్పారు. శుక్రవారం జరిగిన వార్షిక మీడియా రౌండ్ టేబుల్ సమావేశంలో నిలకడగా ఉండవచ్చని,మార్పులు ఉండే అవకాశం ఉందని తెలిపారు. 2025లో భారతదేశ ఆర్థిక పరిస్థితి కొద్దిగా బలహీనంగా ఉండే అవకాశం ఉందని ఆమె అంచనా వేశారు. అయితే దీనిపై ఆమె వివరణ ఇవ్వలేదు. గతంలో తాము ఊహించినదాని కన్నా అమెరికా మెరుగ్గా ఉందని, యూరోపియన్ యూనియన్ స్తంభించి పోయిందని, భారత్ కొద్దిగా బలహీనంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

# పాక్‌తో స్నేహాన్ని బలపరుచుకుంటున్న బంగ్లా..



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. ఆ దేశం వీడి భారత దేశంలో తలదాచుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమెను అప్పగించాలంటూ బంగ్లా సర్కారు భారత్‌ను కోరుతుండగా.. ఇండియా స్పందించట్లేదు. ఈక్రమంలనే బంగ్లాదేశ్.. భారత దేశ శత్రు దేశమైన పాకిస్థాన్‌తో తన స్నేహాన్ని బలపరుచుకుంటుంది. తాజాగా పాకిస్థానీలకు వీసా ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నట్లు ప్రకటించి అందరికీ షాకిచ్చింది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఒకప్పుడు పాకిస్థాన్ చెర నుంచి విడిపోవడానికి యుద్ధమే చేసిన బంగ్లాదేశ్.. ఇప్పుడు అదే పాకిస్థాన్ స్నేహం కోసం ఉవ్విళ్లూరుతోంది. హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ యూనస్.. భారత వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఇరు దేశాల సంబంధాలను తీవ్రంగా దెబ్బ తీస్తున్నారు. మరోవైపు పాకిస్థాన్ అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నారు. పాకిస్థాన్ దోస్తీ కోసం ఎంత చేయాలో, ఏమేం చేయాలో అంతా చేస్తున్నారు.

తాజాగా ఆ దేశంతో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు వీసా ప్రక్రియను యూనస్ సర్కారు మరింత సులభతరం చేశారు. పాకిస్థాన్ రాయబారులు, ఉన్నతాధికారులకు వీసాలు జారీ చేసే సమయంలో ఢాకా నుంచి ప్రత్యేక క్లియరెన్స్ అవసరం ఉండేది. ఇప్పుడు ఆ క్లియరెన్స్‌లు ఏవీ అవసరం లేకుండా నేరుగా వీసాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్థాన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషనర్ ఇక్బాల్ హుస్సేన్.. లాహోర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార వర్గాలకు వెల్లడించారు.

పాకిస్థాన్‌తో సత్సంబంధాల కోసం యూనస్ సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు ఇక్బాల్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని, పెట్టుబడులను మరింతగా పెంచేందుకు ఈ తరహా నిర్ణయాలు తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. 180 మిలియన్ల జనాభా ఉన్న బంగ్లాదేశ్.. పాకిస్థాన్‌కు ముఖ్యమైన వాణిజ్య మార్కెట్‌గా మారుతుందని ఇక్బాల్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఇరు దేశాలు లబ్ధి పొందవచ్చని సూచించారు.

దక్షిణాసియాలో ప్రాంతీయ సహకారం పెంపొందించేందుకు ఈ తరహా చర్యలు అవసరమని చెప్పారు. ప్రాంతీయ వాణిజ్యం, సహకారాన్ని పెంపొందించడానికి దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం-సార్క్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు. షేక్ హసీనా పదవి కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్ ప్రాధాన్యతలు మారిపోయాయి. విదేశాంగ విధానంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంతకాలం భారత్‌తో స్నేహపూర్వక వైఖరితో ఉండే బంగ్లాదేశ్, ఇప్పుడు శత్రువుగా భావిస్తూ పాకిస్థాన్ పంచన చేరుతోంది. ఈ క్రమంలోనే ఇరుదేశాలల మధ్య వాణిజ్య సంబంధాలను క్రమంగా పెంచుకుంటున్నాయి. దానిలో భాగంగానే 53 ఏళ్లలో తొలిసారి గత నెల పాక్ నుంచి నేరుగా బంగ్లాకు కార్గో షిప్, సరకు రవాణా నౌకలు చేరుకున్నాయి. షేక్ హసీనా సర్కారు ఉన్న సమయంలో పాక్ నుంచి వచ్చే కార్గో షిప్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్న నిబంధన ఉండేది. కానీ ఇప్పుడు ఆ నిబంధనను తొలగించింది యూనస్ సర్కారు. దీని వల్ల కార్గో తరలింపు సులభమైంది. అయితే సరకు రవాణా ముసుగులో ఈశాన్య రాష్ట్రాల్లోని వేర్పాటు గ్రూపులకు ఆయుధాలు అందొచ్చని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# హిందువులపై దాడులు రాజకీయపరమైనవే..

బంగ్లాదేశ్‌లో చాలా కాలంగా మైనార్టీలు, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులపై పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. అయితే ఈ దాడులన్నీ మతపరమైన దాడులు కావని రాజకీయ పరమైనవే అని.. తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కొన్ని కేసులు మాత్రమే మతపరవమైనవి అని అంగీకరించింది. 2024 నుంచి ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయో కూడా వెల్లడించింది. అలాగే అందులో ఎన్ని మతపరమైన కేసులు ఉన్నాయి, మరెన్ని రాజకీయ పరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల కారణంగా.. 2024 ఆగస్టు నెలలో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికి భారత దేశానికి వలస వచ్చారు. ప్రస్తుతం ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతుండగా.. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాది. నేతగా ప్రస్తుతం అధికారాలు చేపట్టారు. ఇక అప్పటి నుంచి బంగ్లాదేశ్‌లో మైనార్టీలు, హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి. మైనార్టీ వర్గాలపై ముఖ్యంగా హిందువు లపై జరుగుతున్న ఈ దాడులు మతపరమైనవి కావని.. ఇందులో ఎక్కువ కేసులు రాజకీయ పరమైనవేనని తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. డిసెంబర్ 11వ తేదీ అంటే శనివారం రోజు విడుదల చేసిన ఈ ప్రకటనలో.. బంగ్లాదేశ్‌లో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, అందులో ఎన్ని మతపం మైన, రాజకీయపరమైన కేసులు ఉన్నాయో కూడా స్పష్టం చేసింది. ముఖ్యంగా 2024 ఆగస్టు నెలల నుంచి మొత్తం 115 కేసులు నమోదు కాగా.. 100 మందిని అరెస్ట్ చేసినట్లు బంగ్లా సర్కారు వెల్లడించింది. ముస్లిం ఆధిపత్య దేశంలో... హిందూ, బుద్ధ, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్‌పై మొత్తం 1769 మతపరమైన దాడులు జరిగినట్లు వివరించింది. ఇందులో దాడులు, విధ్వంసం, దోపిడీ కేసులు ఉన్నాయని స్పష్టం చేసింది. వీటన్నిటిపై పోలీసులు కేసులు నమోదు చేయగా.. 1234 కేసులు రాజకీయ పరమైనవి అని తెలిపారు.

## మండల ప్రజలకు భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు

**- కేకే మహేందర్ రెడ్డి**

**ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిమళించే ఈ సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. పండగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు.ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నారని రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్న వడ్ల కి 500 బోనస్,రైతు భరోసా 12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డులు , ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని కేకే మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# అన్ని వర్గాల్లో వున్న పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తా

**భూపాలపల్లి , జనవరి 12 (జనం సాక్షి):**



నియోజకవర్గంలోని అన్ని వర్గాల్లోని పేద వర్గానికి చెందిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం భూపాలపల్లి జిల్లా మంజూర్ నగర్లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్ల రాజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం కార్యమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రెడ్డి సంక్షేమ సంఘం 2025 క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 37 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిందాన్నారు. అతి త్వరలోనే కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం చేపట్టి విధి విధానాలు రూపొందించి అన్నివర్గాల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. రాష్ట్రంలో సుమారు 300 కుటుంబాలు వున్నాయని ప్రతి వర్గములో నిరుపేదలు వున్నారని, అందరిని గుర్తించి వారికీ ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు. అలాగే రెడ్డి సామాజిక వర్గములో నిరుపేదలను సంఘం ద్వారా గుర్తించి ఇస్తే వారికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. వరదల సమయంలో మోరాంచ పల్లి గ్రామంలో 103 కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచామన్నారు. అలాగే మేడారం భక్తులకు సేవలు అందించమని, దేశంలో జరిగిన పలు విపత్తుల్లో పేదలకు సహాయ సహకారాలు అందించమన్నారు. ఈ సమ్మేళనం లో రెడ్డి సంఘం అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మరెడ్డి, కటంగురి రామ్ నర్సింహా రెడ్డి, బిళ్ల రాజిరెడ్డి, కోశాధికారి దామోదర్ రెడ్డి, పాగె మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సియేచ్ రవీందర్ రెడ్డి, కటంగూరి రాజేశ్వర్ రెడ్డి, సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, గండ్ర హరీష్ రెడ్డి, మందల రవీందర్ రెడ్డి, పోరెడ్డి పూర్ణ చందర్ రెడ్డి, నిశిదర్ రెడ్డి, మాడ హరీష్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, వివిధ హొదాల్లో వున్న రెడ్డి సంఘము నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి

**మంత్రులను కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**గోదావరిఖని, జనం సాక్షి:**



కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ప్రకారంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇడ్లు మొదలగు పథకాల అమలు ప్రణాళిక సమీక్ష – సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండ్ రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు మంజూరు మొదలు ప్రజా ఆకర్షణీయమైన పథకాలు పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాలలో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఫలాలు పొందే విధంగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలతో పెద్దపల్లి జిల్లాలో ఈ సంక్షేమ పథకాలు అమలు చేపట్టబోతు న్నాం అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటి మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ , ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాలరావు, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి





**నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటా**

**పట్టభద్రులారా ఆలోచించి - అవకాశం ఇవ్వండి.**

**బెజ్జంకి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :**

రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ రూపకల్పనలో ముందు ఉంటానని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలో పట్టబద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి గన్నేరువరం, బెజ్జంకి మండలాలకు చెందిన 500 మంది యువత బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మొదటగా స్వామి వివేకానంద, చాకలి ఐలమ్మ మహాత్మ జ్యోతిబాపులే సావిత్రి బాయి పూలె, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు వివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ... బెజ్జంకి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల మంజూరు తో పాటు స్థానిక యువత ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయిస్తానని పేర్కొన్నారు. బెజ్జంకి మండల కేంద్రంలో స్టడీ సెంటర్ ను, లైబ్రరీని ఏర్పాటు చేసి నిపుణులైన ట్యూటర్లను నియమించేందుకు నాణ్యమైన కోచింగ్ అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఒక మంచి సంకల్పంతో ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలు చేయిస్తానని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు అయితే ఏడాదిలోపు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు భారీ ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఆన్ లైన్ యాప్ లొ 55 పోటీ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ ఉంటుందని పేర్కొన్నారు. క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే

ఐఏఎస్ నుండి పోలీస్ కానిస్టేబుల్ వరకు, టెట్, డీఎస్సీ కోచింగ్ గ్రూప్1, గ్రూప్ 4 నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ వీడియో లెసన్స్ డౌట్ సెషన్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారంతోపాటు విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. రవీందర్ సుధాకర్ రెడ్డి, భువనగిరి మహేందర్, బోనగిరి రూపేష్ , సంఘం మధు సాన గుండా రజనీకాంత్ లింగాల శ్రీనివాస్, కొత్తోల్ల రాజకుమార్, సతీష్, పలు యువజన సంఘాలు కుల సంఘాలు , వివిఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రూ. 32.6 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**భూపాలపల్లి, జనవరి 12 (జనం సాక్షి)**



: భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజ వర్గంలోని భూపాలపల్లి పట్టణంతో పాటు భూపాలపల్లి రూరల్, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 119 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.32,65,500 విలువైన చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.కాంగ్రెస్ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఏర్పాటుచేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కేకు కోసి పలువురు కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే తినిపించారు.

# మానవాళి మనుగడకు మస్జిదులు ఆధ్యాత్మిక కేంద్రాలు

**తంగళ్ళపల్లి, జనవరి 12 (జనంసాక్షి)**




**మస్జిద్ మదర్సా, ఖాన్ ఖాల పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం బాధ్యత**

**మజ్లీస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**

తంగళ్ళపల్లి మండలం,రాళ్లపేటలో నూతన మస్జిద్ ను మౌలానా అబ్దుల్ ఖవి ఉమ్రీ అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి యొక్క జీవన ప్రామాణికతకు మానవళి మనుగడకు మస్జిదులు ఆధ్యాత్మిక కేంద్రాలని అతి సుందరమైన మస్జిదులను నిర్మించడం సులభమైన పని కానీ నిర్మించినటువంటి మసీదులలో నమాజ్ ఆచరించే వాళ్లు ఎక్కువగా ఉండేట్లు ప్రతి ముస్లిం చొరవ చూపించినప్పుడే అందమైన జీవితానికి ప్రాముఖ్యత ఏర్పడుతుందని హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయ ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముఫ్తి అబ్దుల్ ఖవి ఉమ్రి ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు.ప్రతి ముస్లిం నిష్కల్మషమైన మనసుతో సమాజ్ ఆచరించినప్పుడే దైవ ప్రసన్నత పొందగలుగుతాడని చెప్పారు. ఏకేశ్వరుడైనటువంటి అల్లాహ్ కు అత్యంత ప్రీతిపాత్రమైన స్థలంలోనే, మస్జిద్ లు నిర్మాణమవుతాయన్నారు.మస్జిద్ మదర్సా, ఖాన్ ఖాల యొక్క పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం పై ఉందన్నారు. నూతనంగా నిర్మించిన మస్జిదే అఖ్సాను ఆబాద్ చేయుటకు, మస్జిద్ చుట్టుపక్కల స్థానికులు నమాజుకు రావాలని, నమాజ్ కు దూరంగా ఉన్నవారిని మస్జిద్ కు చేరువ చేయడానికి ప్రతి ఒక్కరూ స్థానికులు కంకణబద్దులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కరీంనగర్ మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కమిటీ సభ్యులు మౌలానా ఇంజనీర్ సయ్యద్ సలీముద్దీన్, మౌలానా ఖారీ అబ్దుల్ బారీ, హాఫీజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, తౌహీద్, రాఫె తో పాటు పలువురు ఇస్లామియా ధార్మిక పండితులు, ఉలేమాలు, పలు మస్జిదుల ముతవల్లిలు, మస్జిద్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఫలాలు అందకుండా పాలకుల కుట్ర

**గోదావరిఖని, జనం సాక్షి:**



**గొప్ప కార్యక్రమం పూలే అంబేద్కర్ జ్ఞానమాల.. : జనక్ ప్రసాద్**

**సమాజ మార్పుకు పూలే, అంబేద్కర్ లే దిక్సూచి : హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్**

భారతదేశ దశ దిశను మార్చిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ పలాలు అందకుండా పాలకులు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డు సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డ్ సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, బి జనక్ ప్రసాద్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు తో కలిసి, విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పరిపుష్టిగా పరిపూర్ణంగా ఉండడం వల్లనే ఈరోజు దేశంలో అంతర్ యుద్ధాలు జరగకుండా ఉన్నాయని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమే లేకుంటే అంతర్యుద్ధాలు వచ్చేవని ఈ సందర్భంగా వెల్లడించారు, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ జనవరి 26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిరావు పూలే లను ఆదర్శంగా తీసుకొని పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు, గొప్ప కార్యక్రమం అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, బత్తుల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల క్రిష్టయ్య, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు కన్నం తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మీపతి గౌడ్,జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు రామస్వామి న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జనగామ తిరుపతి,, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, జిల్లా కో కన్వీనర్లు దుబాసి బొందయ్య గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుస్, పెగడపల్లి నారాయణ, పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్, జిల్లా నాయకులు పొనుగంటి రాజనర్సు రామగిరి రమేష్,, జూలమోహన్, రవి వర్మ, పాలకుర్తి మండల అధ్యక్షులు ముల్కాల అశోక్, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొండ్ర దాస్, కలువల మహేందర్ పెద్దెల్లి రామస్వామి,, మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, నాయకులు కనుకుంట్ల నారాయణ, ఆసర్ల సదానందం పెద్దెల్లి రామస్వామి,, రాజు నరసయ్య, కనకపాల్, ప్రసాద్, వేల్పుల రవీందర్, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన జనక్ ప్రసాద్, గొర్రె రమేష్ ను కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు.

# సింగరేణిని అధికార పార్టీ చెరబట్టింది

**చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు**

**హెచ్.ఎం.ఎస్ పెద్దపల్లి జిల్లా ఆద్యక్షుడు తోట వేణు**

**గోదావరిఖని, జనం సాక్షి:**



గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చెరబట్టి సింగరేణి కార్మికుల సంక్షేమ,సామాజిక విధ్వంసానికి పాల్పడుతున్నదని 'హింద్ మజ్దూర్ సభ' పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోటవేణు ఆరోపించారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఆదివారం నాడు క్వార్టర్ నిర్వాసిత కార్మికులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తోటవేణు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే గోదావరిఖని అభివృద్ధి పేరిట, ఎలాంటి హేతుబద్దత, ప్రణాళికా లేకుండా నిరంకుశంగా, ఏకపక్షంగా వవహరిస్తూ సామాజిక విధ్వంసానికి పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రామగుండం సింగరేణి రిజియన్ అధికారులను తన చెప్పు చేతల్లో పెట్టుకుని, చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ సింగరేణి కార్మికుల హక్కులను కాలరాస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నా దన్నారు. సింగరేణి అధికారులు కూడా ఇక్కడి ఎమ్మెల్యేకు వంతపాడుతూ, తానా అంటె తందానా అంటూ ఇల్లీగల్గా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రామగుండం ఎమ్మెల్యే మతి లేకుండా చేపడతున్న పనులకు సింగరేణి వత్తాసు పలుకుతూ పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తుండటం సిగ్గుచేటని ఆరోపించారు.పోయిన సంవత్సరం రూపొందించిన శిలాఫలకాన్ని, అందులో పేర్కొన్న 20 మంది ప్రముఖులు లేకున్నా, నిస్సిగ్గుగా ఆవిష్కరించి, బడ్జెట్ అనుమతులు లేకుండానే షాపింగ్ కాంప్లెక్స్ నకు సింగరేణి 20 కోట్లు ఇచ్చిందని ప్రచారం చేయడం సహించరానిది అన్నారు.

. ఇకనైనా సింగరేణి ఆర్జీ – 1 అధికారులు కార్మిక పక్షపాతిగా వ్యవహరించి వారి న్యాయమైన కోరికలను తీర్చి పరిష్కారాలను కనుగోవాలన్నారు.

లేనిచో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉండి, సమస్య, పోరాటాలు మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో క్వార్టర్ నిర్వాసితులు, గంపల సమయ్య, పోతరాజు బాస్కర్, పి. శ్రీనివాస్, బత్తుల రాంబాబు, కాంపెల్లి రామస్వామి, బండారి శివ తదితరులు ఉన్నారు.

# పర్యాటకులతో కిటకిటలాడిన రామప్ప దేవాలయం



**ములుగు/వెంకటాపూర్,జనవరి12(జనం సాక్షి):**

వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను సంక్రాంతి పండుగ నైపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో రామప్ప రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భక్తులకు హరిశ్ శర్మ, ఉమాశంకర్లు పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు.ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకోని రామప్ప శిల్పకళ విశిష్టతను తెలుసుకున్నారు.అనంతరం రామప్ప సరస్సు సందర్శించారు.

# డీ 4 ఉప కాలువకు గండితో మన్నెంపల్లి జలమయం

**ఇళ్లలోకి చేరిన నీరు...తడిసి ముద్దయిన సరుకులు.**

**హుటాహుటిన సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) బీ**



తోటపల్లి రిజర్వాయర్ లింక్ కెనాల్ డి 4 కాలువకు తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం వద్ద ఆదివారం ఉదయం గండిపడడంతో ఆ గ్రామం జలమయమైంది. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఇంట్లోనే వస్తువులు తడిసి ముద్దయ్యాయి. అలాగే కొన్ని వస్తువులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. విషయం తెలుసుకున్న మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన ఆ గ్రామాన్ని సందర్శించారు. కాలువకు గండిపడ్డ ప్రదేశాన్ని పరిశీలించారు. అందుకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించారు. పలు ఇళ్లకు వెళ్లి పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... కాలువకు గండి వ్యవహారాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ప్రస్తుతం గండిపడ్డ ప్రదేశంలోనే గతంలో కూడా రెండు పర్యాయాలు గండ్లు పడ్డాయని, ఇకముందు ఎలాంటి విపత్తు సంభవించకుండా ఉండేందుకు శాశ్వత నిర్మాణం చేపడతామని ఆయన చెప్పారు. ఒక్కసారిగా నీరు వచ్చి ఇళ్లలోకి చేరడం వల్ల ప్రజలు అయోమయానికి గురి అయ్యారని, ఇళ్లల్లో వస్తువులు, ధాన్యం, ఆహార సరుకులు పూర్తిగా తడిచిపోయాయన్నారు. కొంతమేర కు ఆస్తి నష్టం కూడా జరిగిందని ఆయన చెప్పారు. బాధితులకు పరిహారంతోపాటు నిత్యవసర సరుకులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ విషయమే ఇప్పటికే రెవెన్యూ ఉన్నతాధికారులతో మాట్లాడినట్టు సత్యనారాయణ వివరించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తూముల శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, పొట్ట శ్రీనివాస్, బుర్ర కనకయ్య, రావుల కృష్ణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పి. కిషన్, సంపత్, నాంపల్లి, ఆంజనేయులు, జి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**నగర కాంగ్రెస్ కార్యాలయంలో కేకు కట్ చేసి వేడుకలు జరుపుకున్న శ్రేణులు.**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :**

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం సుడాచైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంపీగా పార్లమెంట్ వేదికగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నటువంటి అంశాలపై గొంతెత్తిన వీర వనిత ప్రియాంక గాంధీ అని కొరియాడారు. నెహ్రూ రాజకీయ వారసురాలైన ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆమె నడిచిన బాటలో నడవాలని, పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా, ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు చూరగొన్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, ఆమెకు ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, దన్నసింగ్, పెద్దిగారి తిరుపతి, జీడిరమేష్, ఇమ్రాన్, కుర్ర పోచయ, శ్రీనివాస్, ఖలీల్, బషీర్, జ్యోతిరెడ్డి, కవిత, షబానా, మంజులా, మహాలక్ష్మి, ఉరడి లత, హసీనా, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష

**గణపురం,జనవరి 12 ( జనం సాక్షి):**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలపై ఆదివారం అధికారులు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి ఏ. కుమార్ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఏపీవో సిహెచ్ రాజు, వ్యవసాయ అధికారి డి ఐలయ్య ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఈ సమావేశంలో చర్చించారు.రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితా తయారీఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా అర్హులకు వ్యవసాయ కూలీలను లబ్ధిదారులుగా గుర్తించేందుకు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక మండల స్థాయిలో , గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ వ్యవసాయ శాఖ అధికారులతో సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలు పూర్తి సమాచారంతో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేసునట్లు అధికారులు తెలిపారు తేదీ 21 నుండి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా తయారుచేసిన ముసాయిదా జాబితాలను గ్రామసభలు పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, జనవరి 12 (జనంసాక్షి)**

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తో పాటు కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ ,రాజేందర్ రెడ్డి లు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారితో అనేక అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి కీలకమైన అంశాలను ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు, అంతేకాక సంక్రాంతి పండుగను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో అద్భుతమైన మార్పు తీసుకువ చ్చాయని ప్రశంసించారు. ముఖ్యమంత్రితో సమావేశం సందర్భంగా వారు పలు అభివృద్ధి సమస్యలను ప్రధానంగా ప్రస్తావించి, వాటి పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి మద్దతు తీసుకున్నారని తెలిపారు,

## ఏబిసిడి వర్గీకరణ చేసి తీరాల్సిందే..



**దళిత రత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్ మాదిగ**

**పర్వతగిరి, జనవరి 12 (జనం సాక్షి)**

ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్షల డప్పులు, వెయ్యిల గొంతులు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం కోసం పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో ఈరోజు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు కేతపాక రాజు మాదిగ. జిల్లా కళాకారుల ఇన్చార్జి బరిగెల బాబు మాదిగ, విచ్చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనువాస్ మాదిగ, మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించింది బడుగు బలహీన వర్గాల కోసం అని అదేవిధంగా రాజ్యాంగఫలాలు జనాభా ప్రాతిపదికన దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి సమానంగా అందాలని నిర్దేశిస్తే ప్రస్తుత సమాజంలో ఎస్సీ సామాజిక వర్గంలో ముఖ్యంగా మాదిగ జాతికి రాజ్యాంగ ఫలాలను పొందే విషయంలో అన్యాయం జరుగుతుందని మా నాయకుడు మందకృష్ణ మాదిగ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేయగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ చేయాల్సిందే అని నిర్ణయించిన సందర్భంలో ఎస్సీ జాతిలో కొందరు రాజకీయ నాయకులు వాళ్ల
స్వార్థం కోసం ఎస్సీ వర్గీకరణను అడ్డుపడుతున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలంటే మాదిగ జాతి ఏకం కావాల్సిన సందర్భం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య మాదిగ, మాజీ ఎంపీటీసీ దెబ్బట యాలాద్రి మాదిగ, బిజెపి ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ బొట్ల మధు మాదిగ, పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నరుకుడు రవీందర్ మాదిగ, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ మాదిగ, కల్లెడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్నపాక శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికులకు శుభవార్త..

**గోదావరిఖని, జనం సాక్షి:**

సెంట్రల్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్(సిసిఎల్) జార?ండ్ రాష్ట్రం రాంచీలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా అన్ని బొగ్గు కంపెనీలలో, బొగ్గు గనుల కార్మికులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు కోసం ఏబీకెఎంఎస్–బీ ఎం ఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలను నిర్వహించిన నేపథ్యంలో తేది 17.12.2024న ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన "బొగ్గు గనులలో భద్రత సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ" సమావేశంలో బి ఎం ఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కె.లక్ష్మారెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తినారు బొగ్గు గను కార్మికుల కార్పొరేట్ మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అవసరాన్ని బలంగా వినిపించినాడని అందుకో స్పందిస్తు డిమాండ్‌ను ఆమోదిస్తూ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు జార?ండ్ రాష్ట్రం, రాంచీలో "200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి" నిర్మాణానికి 10.01.2025న శంకుస్థాపన చేసినారు.సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సి సి ఎల్) కంపెనీ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన "రూ. 300 కోట్ల నిధులను" కేటాయించిందని తెలిపినారు.
కేంద్ర బొగ్గు , గనుల మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డికి ఏ బి కె ఎం ఎస్ (బిఎంఎస్) తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ వాహనాల కొనుగోలు.. పర్యావరణానికి ఎంతో మేలు

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్**

**మరిపెడ మండల కేంద్రంలో ఎడిఎంఎస్ విద్యుత్ చార్జింగ్ బైక్ ల షోరూం ప్రారంభం**

**మరిపెడ జనవరి 12 (జనంసాక్షి)**



విద్యుత్ వాహనాల కొనుగోలు ద్వారా ఎంతో మేలు జరుగుతుంది అన్నారు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్. ఆదివారం నాడు డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండల కేంద్రంలోస్టార్ ఏజెన్సీ యజమాని షేక్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడిఎంఎస్ విద్యుత్ ఛార్జింగ్ ద్విచక్ర వాహనాల షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు వాహన వినియోగధారులను భయపెడుతు న్నాయి, కావున విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాలు కొనుగోలు చేయడం వలన పర్యావరణ హితముతో పాటు ఆర్థిక లాభం కూడా చేకూర్తుందని అన్నారు,విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయి ంపు ఇవ్వడమైనది, ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసి పర్యావరణహితానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూగులోత్ రవి నాయక్,మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అఫ్జల్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా ,కారంపుడి ఉపేందర్ అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు
జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజీద్ ఎండీ, బయ్య లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వివేకానందుని ఆశయాలు ప్రపంచ యువతకే ఆదర్శం




**వరంగల్ ఈస్ట్, జనవరి 12 (జనం సాక్షి)**

ఏవివి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి సందర్భంగా జాతీయ యువ దినోత్సవం ర్యాలీని కళాశాల నుండి పాపయ్యపేట్ చేమని వరకు నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి స్థానిక మడ్డవాడ సిఐ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ గారు పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలు మరియు రచనలు చదివి ఆయనను ఆదర్శంగా తీసుకొని లక్ష్యము పై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత కులము ,మతము, వర్గము మరియు ప్రాంతీయ తత్వాలను విలనాడి దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు, సాంస్కృతి పరిరక్షణ మొదలగు వాటికి ప్రాధాన్యం నిశిస్తూ మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక విద్య తదితర అంశాలపై దృష్టి పెట్టి పోటీ ప్రపంచంలో ముందుండాలని తద్వారా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచంలోనే అతి గొప్ప దేశంగా మార్చే అవకాశం మీ చేతుల్లోనే ఉందని ప్రపంచం లో అత్యధిక యువత కలిగిన దేశముగా

భారతదేశం ఉందని మీరు సన్మార్గంలో పయనించినట్లయితే 2047 వరకు ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పవన్ కళ్యాణ్ ,సంధ్య ,మన్విత, ప్రమోద్ కుమార్, ఫయాజ్, దేవి శ్రీ ప్రసాద్, సాకేత్, రాజ్ కుమార్ చిరంజీవి్,యి హర్షిత్ మరియు బేబీ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
13 జనవరి 2025

# అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

## సంక్రాంతి తర్వాత ఇస్తాం

- వ్యవసాయానికి యోగమైన ప్రతి ఎకరానికి 12 వేలు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తాం.
- రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- నేరేడుచర్లలో 18.58 కోట్లతో రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన





**నేరేడుచర్ల, జనవరి 12 (జనంసాక్షి) :** సంక్రాంతి తర్వాత,అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లులు, వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12వేలు,రైతు కూలీలకి 12వేలు ఇస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం, నేరేడుచర్ల మున్సిపాల్టీ, మండల పరిధిలో 18.58 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.బడుగు బలహీన వర్గాల పిల్లలు అంతర్జాతీయ స్థాయి లో పోటీపడేలా గడ్డిపల్లి గ్రామంలో 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకి శంఖుస్థాపన చేసుకున్నామని,జాన్ పహాడ్ రోడ్డు లోగల మసీద్ నందు ముస్లిం మత ప్రతినిధులతో ముఖాముఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి సంక్షేమం కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.నేరేడుచర్లలో షాదిఖానా నిర్మాణానికి 75 లక్షలు మంజూరు చేస్తు స్థలం సేకరించాలని అధికారులకు సూచించారు.మండలంలో దిర్శించర్ల లో బాపిస్ట్ చర్చి లో క్రైస్తవ మతపెద్దలతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మిమ్మల్ని కలవటం చాలా ఆనందంగా ఉందని మీరు ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో జీవించాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.దిర్శించర్ల గ్రామ పంచాయతీ వద్ద 3.38 కోట్ల రూపాయలతో దిర్శించర్ల నుండి ముత్యాలమ్మకుంట వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖు స్థాపన చేశారు.దిర్శించర్ల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12000 రైతు భరోసా ద్వారా అందజేస్తామని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీలకి 12000 అందజేస్తామని, అర్హులైన అందరికి నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామని, ప్రతి వ్యక్తికి 6 కేజీల సన్నబియ్యం ఇస్తామన్నారు.బిసిల కొరకు కుల గుణన, ఎస్సిల వర్గీకరణ, ఆర్టిసిలో మహిళలకు ఉచితంగా ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్,10 లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ సేవలు చేపడుతు ఇలా అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి కొరకు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం నిజాయియితీగా, పారదర్శకంగా 24 గంటలు పనిచేస్తుందని ఇలా ఒక్క సంవత్సరం కాలంలో ఇంత అభివృద్ధి, సంక్షేమం చేపట్టడం నా 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చూడలేదని మంత్రి తెలిపారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాల ప్రజలు చూపెడుతున్న అభిమానాన్ని, ఆప్యాయతలను ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి రుణం కోసం తీర్చుకుం టానన్ని మీకు ఏ సమస్య ఉన్న మీ ఉత్తమన్నకి చెప్పాలని తెలిపారు.తదుపరి కబడ్డీ పోటీలను ప్రారంభించి వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత చదువు తో పాటు ఆటలపై శ్రద్ధ పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఇంచార్జి ఆర్డిఓ సూర్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు, కోణతం చిన వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , వైస్ చైర్మన్ సరిత,ఆర్ అండ్ బీ ఈ ఈ సీతారామయ్య,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, తహసీల్దార్ సైదులు,వ్యవసాయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి ఆర్ అండ్ బి డిఈ, కాంగ్రెస్ నాయకులు, మోతీలాల్,గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఇండ్ల సమస్యను పరిష్కరిస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, జనవరి 13 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో ఇండ్ల సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర బీసీ సంక్షమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు అధికారుల మంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి 10న జిల్లా కలెక్టర్లు రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 4 పథకాల ప్రారంభోత్సవానికి సంబంధించి సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి నిర్వహించారన్నారు. హైదారాబాద్ కి సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఈ రెండు పథకాలు హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో లేనందున మిగతా రెండు కార్యక్రమాలు రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఎంపిక చేయనున్నామన్నారు. హైదరాబాద్ లో స్వంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి 50 శాతం అప్లికేషన్ లు వచ్చాయి. ఇంకా సర్వే త్వరలో పూర్తి చేసిన తర్వాత అర్హత గల లబ్దిదారుల జాబితా తెలుస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ 10 లక్షల 70 వేల 463 దరఖాస్తులు ప్రజాపాలనలో రాగా అందులో 50 శాతం సర్వే చేయగా అందులో ఇంటి స్థలం ఉన్నవారు 9,913 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. అయినప్పటికీ హైదరాబాద్ లో స్థలం అంశం ప్రత్యేకమైనదని అందుకు నిరుపేదలకు మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు సూచన మేరకు మల్టీ స్టోర్ కట్టడానికి లేదా స్లమ్స్ డెవలప్ చేసి ఇల్లు నిర్మించేలా యాక్షన్ ప్లాన్ తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ప్రజల సహకారం కావాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, 2 లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం. డైట్ చార్జీలు పెంచాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూం లు పూర్తి చేస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అణుదీప్ దురుషెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎల్‌లో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం

- శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



రాంచి లోని సిసిఎల్ లో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అన్ని బొగ్గు కంపెనీలలో, బొగ్గు గనుల కార్మికులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు కోసం ఏబికేఎంఎస్ - బిఎంఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలను నిర్వహించిన నేపథ్యంలో తేది 17.12.2024న ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన "బొగ్గు గనులలో భద్రత సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ" సమావేశంలో బిఎంఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కె.లక్ష్మారెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తినారు బొగ్గు గను కార్మికుల కార్పొరేట్ మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అవసరాన్ని బలంగా వినిపించినాడని అందుకో స్పందిస్తు డిమాండ్‌ను ఆమోదిస్తూ, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి జార్ఖండ్ రాష్ట్రం, రాంచీలో "200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి" నిర్మాణానికి ఈ నెల పదిన శంకుస్థాపన చేశారు. సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన రూ.300 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి కి బిఎంఎస్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఒక ప్రకటనలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు యాదగిరి సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి పొంగులేటికి తప్పిన పెను ప్రమాదం



**ఖమ్మం (జనంసాక్షి) :** తెలంగాణ సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పెను ప్రమాదం తప్పింది. మంత్రి పొంగులేటి ప్రయాణిస్తున్న కారు రెండు టైర్లు పేలిపోవడంతో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద కారు ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో వాహనంలో మంత్రి పొంగులేటితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో వీరంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వాహనాన్ని డ్రైవర్ అదుపు చేయడంతో వీరంతా ఊపరి పీల్చుకున్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి పేదకు అందాలి


- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్లో సమన్వయ సమావేశం



**వరంగల్ బ్యూరో, జనవరి 12 (జనం సాక్షి) :** సంక్షేమ పథకాలు ప్రతి పేదకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క లతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై కలెక్టర్ల కార్యాచరణ, సమన్వయ సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలనిరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనవు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు? అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదోడి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను ఇచ్చిందని, నియమ నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందన్నారు. కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వమే అర్హులకు కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

మంత్రి దనసరి అనసూయ సీతక్కలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పెద్ద ఎత్తున తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టర్లకు మార్గం నిర్దేశం చేశారన్నారు. అత్యంత జాగ్రత్తగా లబ్ధిదారుల ఎంపిక చేసి అత్యంత నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గ్రామ సభల వివరాలు మందస్తుగానే గ్రామాల్లో ప్రదర్శించాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకులు వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

# జనహితమే లక్ష్యంగా 'జనంసాక్షి' రచనలు





- స్పీకర్, మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 12 (జనం సాక్షి) :** ప్రజా సంక్షేమమే పరమావధిగా, దినదినాభివృద్ధి సాధిస్తూ పద్నాలుగేళ్లుగా పాఠకుల మన్ననలు పొందిన 'జనంసాక్షి' దినపత్రిక 2025 నూతన గోడపత్రిక (క్యాలెండర్)ను శాసన సభాధిపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సీ.దామోదర రాజనర్సింహలు ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లోని సభాపతి, మంత్రి నివాసంలో ఆవిష్కరించారు. గత పద్నాలుగేళ్లుగా జనహితమే లక్ష్యంగా, కల్పితాలు, మూఢత్వాలకు వ్యతిరేకంగా జనంసాక్షి రచనలు కొనసాగుతున్నాయని అభినందించారు. ఈ పత్రిక రచనలు పాఠకులకు మరింత చేరువకావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా 'జనంసాక్షి' స్టాఫ్ రిపోర్టర్ మల్లేశం, మునిపల్లి మాజీ ఎంపీటీసీ యాదయ్య, రాయికోడ్ జనంసాక్షి రిపోర్టర్ విఠల్, కొండాపూర్ రిపోర్టర్ బాలయ్య , ఒగ్గు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన కోసం 'జనంసాక్షి' అక్షర సమరం

- జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 12 (జనంసాక్షి) :** జనంసాక్షి క్యాలెండర్ ను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మాత్యులు పొంగులేటి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో ఆవిష్కరించారు. శనివారం రాత్రి జరిగిన భద్రాద్రి జిల్లా రివ్యూ మీటింగ్ అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన కోసం అక్షర సమరాన్ని సాగించిన జనంసాక్షి తెలుగు దినపత్రిక తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల రాజకీయాలకు అతీతంగా అప్పటి గత ప్రభుత్వమైన నేటి ప్రజల ప్రభుత్వాన్ని అయినా ప్రశ్నిస్తున్న పత్రిక జనంసాక్షి అని అన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టులకు అన్నివిధాల ఈ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, జనం సాక్షి జిల్లా బ్యూరో ఇమంది ఉదయ్ కుమార్, రిపోర్టర్లు చారి, కేశవ్, యాదగిరి, కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370